

హిమాచల్‌లో జల ప్రళయం.. 37 మంది బలి, రూ.400 కోట్ల ఆస్తి నష్టం!


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్


సంపుటి : 03 సంచిక : 146 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 05-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## నాపై తప్పుడు కేసులు పెట్టారు'



- లిక్కర్ కేసులో మూడో రోజు సిట్ కస్టడీకి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
- జైలు నుంచి తరలిస్తుండగా "నేను తప్పు చేయలేదు" అంటూ కేకలు
- తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఆరోపణ
- విచారణకు చెవిరెడ్డి సహకరించడం లేదని వార్తలు మిగతా 2లో

అనర్హులకు పెన్షన్ తీసేస్తే రాజకీయం చేస్తున్నారు'

టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్: చంద్రబాబు

తప్పుడు ప్రచారాలు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతం

టాటా సంస్థ సహకారంతో రాష్ట్రంలోనే తొలి నెర్వ్ సెంటర్ ఏర్పాటు

వర్చువల్ విధానంలోనూ వైద్య నిపుణుల సలహాలు, సూచనలు

దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తరించాలని ప్రభుత్వ ప్రణాళిక

ఏపీ సీఎం చంద్రబాబు కుప్పంలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే

ఈ క్రమంలో కుప్పం పర్యటన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు

మా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు.

## మా ప్రభుత్వం బాధ్యతాయుతంగా
# వ్యవహరిస్తుంది.

**ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్, నిరంతర పర్యవేక్షణ**

**ఆస్పత్రులు, పీహెచ్‌సీలు, హెల్త్ సెంటర్ల అనుసంధానం**

ఏపీ సీఎం చంద్రబాబు కుప్పంలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కుప్పం పర్యటన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారుఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. మా ప్రభుత్వం బాధ్యతాయుతంగా మిగతా 2లో




## పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు.




- గ్రామాన్ని చంపి పరిశ్రమ అంటే ఊరుకునేది లేదు
- మూడు పంటలు పండే భూమిలో సోలార్ పార్కా..?: షర్మిల
- 'ఇండోసోల్ కోసం ఊరినే ఖాళీ చేయిస్తారా..! ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. మిగతా 2లో

# హమస్థాన్ ఉండదు.. హమాస్ ఉండదు

హమాస్ ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు.



హమాస్ ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు.గాజాలో 60 రోజుల పాటు కాల్పుల విరమణకు అవసరమైన షరతులను ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తరుణంలో ఈ స్పందన వచ్చింది. "హమాస్ ఉండదు.. మిగతా 2లో

# అందుకే ట్రంప్ నన్ను టార్గెట్ చేశారు

న్యూయార్క్ నగర మేయర్ పదవికి భారతీయ మూలాలున్న అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ.. తనను అరెస్ట్ చేసి, దేశం నుండి పంపించాలన్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు.



వాషింగ్టన్: న్యూయార్క్ నగర మేయర్ పదవికి భారతీయ మూలాలున్న అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీ.. తనను అరెస్ట్ చేసి, దేశం నుండి పంపించాలన్న అధ్యక్షుడు మిగతా 2లో

## నన్ను డమ్మీ అన్నవాళ్లకు
# డాడీ అవుతా'



- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.
- రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది కిరీటం కాదని.. బాధ్యత అని అన్నారు.
- బీఆర్ఎస్ ట్విట్టర్ పార్టీ దానితో ఎవరికీ ఉపయోగం లేదని.. మా పోటీ ఎప్పుడూ కాంగ్రెస్‌తోనే అని అన్నారు. మిగతా 2లో

హైదరాబాద్ ను దేశంలోనే వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దాలని మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్రం ముందుందని హైదరాబాద్ కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదని ప్రపంచ నగరాలతోనే మా పోటీ అన్నారు.

.ప్రపంచంతో పోటీపడే నైపుణ్యత మన యువతలో ఉందని నేను నా సహచర మంత్రులు భావిస్తున్నామన్నారు

గతంలో కులీ కుతుబ్ షాయిలు హైదరాబాద్ నగరాన్ని నిర్మిస్తే నిజాం నవాబులు హైదరాబాద్- సికింద్రబాద్ జంట నగరాలను నిర్మించారు.

ఆ తర్వాత చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కలిసి సైబరాబాద్ అనే మూడో నగరాన్ని నిర్మించారు.

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని ప్రపంచానికి అందించబోతోందన్నారు.

రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెట్ ను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

## పెట్టుబడులను ఆకర్షించడంలో
# రాష్ట్రం ముందుంది

**బంగారం కొనేవాళ్లలో తెలుగు మహిళలదే తొలి స్థానం**

**16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యదే**

**ప్రపంచంతో పోటీపడే నైపుణ్యత మన యువతలో ఉంది**

**ప్రముఖ ఆభరణాల తయారీ సంస్థ మలబార్ జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ సంస్థ మహేశ్వరంలో నిర్మించిన మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.3.7 ఎకరాల్లో రూ.750 కోట్ల పెట్టుబడితో ఈ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఐపీ జనరల్ పార్కులో మలబార్ సంస్థ ఏర్పాటు చేసింది.**



హైదరాబాద్ ను దేశంలోనే వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దాలని మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్రం ముందుందని హైదరాబాద్ కు దేశంలో మరే నగరంతోనూ మిగతా 2లో

## తెలంగాణకు ఎప్పటికీ
# కాళేశ్వరమే లైఫ్ లైన్

ఎప్పుడూ రాజకీయాలేనా?.. బీసీలపై శ్రద్ధ లేదా?

40 శాతం బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక ఎన్నికలు ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

రిజర్వేషన్ల సాధన కోసం జులై 17న రాష్ట్రవ్యాప్త రైల్ రోకో



కాళేశ్వరం ప్రాజెక్టు పై బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగాపెట్టారు. 'తెలంగాణ జీవధార కాళేశ్వరం ప్రాజెక్టు.. పునాదులు తవ్విన నాటి నుంచే మిగతా 2లో

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అవకాశం ఎక్కడుంది?



- తెలంగాణ నీటి హక్కులను కాలరాసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు కాదా అని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.
- బనకచర్లపై సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ కు హరీశ్ రావు సిద్ధం కావాలని అన్నారు.

తెలంగాణ నీటి హక్కులను కాలరాసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి మిగతా 2లో

## పరామర్శల పేరుతో
# అరాచకం సృష్టిస్తున్నారు

**మాజీ సీఎంపై మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర విమర్శలు**

అసాంఘిక శక్తులను జగన్ ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందన్న పయ్యావుల

జగన్ తీరు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన



రాష్ట్రంలో పరామర్శల పేరుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మిగతా 2లో

## 'నిజం చెప్పినందుకు లోకేష్
# మనుషులు బెదిరిస్తారా?'

**సింగయ్య మృతిపై అనుమానం ఉందని ఆయన భార్యే చెప్పింది**

చంద్రబాబు కుట్రలను సింగయ్య భార్య బద్దలు చేసింది

నిజం చెప్పినందుకు సింగయ్య భార్యను లోకేష్ మనుషులు బెదిరిస్తారా?

ఇంతకన్నా నీచ రాజకీయం ఉంటుందా?

దళితుడు సింగయ్యను కుక్కతో పోలుస్తారా?

చంద్రబాబుపై మాజీ మంత్రి శైలజానాథ్ ఫైర్




తాడేపల్లి: సత్తెనపల్లిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన దళితుడు సింగయ్యను చంద్రబాబు మిగతా 2లో

## హమస్థాన్ ఉండదు.. హమాస్ ఉండదు

హమస్థాన్ ఉండదు. ఆ విషయంలో మేం వెనక్కి తగ్గబోం. ఆ సంస్థను తుడిచిపెట్టేస్తాం" అని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నెతన్యాహు వ్యాఖ్యలు చేశారు. యుద్ధాన్ని నిలువరించడానికి ఈజిప్ట్, ఖతార్ నుంచి వస్తున్న కాల్పుల విరమణ ఒప్పందాలను హమాస్ పరిశీలిస్తున్న దశలో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే చెప్పిందని, హమాస్ కూడా అంగీకరించాలని ఇటీవల ట్రంప్ ప్రతిపాదించారు. అందుకు తాము సిద్ధమేనని చెప్పిన హమాస్.. గాజాపై యుద్ధాన్ని శాశ్వతంగా ఇజ్రాయెల్ ముగిస్తామంటేనే సంధి చేసుకుంటామని స్పష్టం చేసింది. గాజా భూభాగాల నుంచి ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా వెనక్కివెళితే దానికి బదులుగా మిగిలిన 50 మంది బందీలను విడుదల చేస్తామని తీవ్రవాద సంస్థ ప్రతినిధి తాహెర్ అల్-నును తెలిపారు. యుద్ధాన్ని ముగిస్తామంటే చర్చలకు సిద్ధమేనని వెల్లడించారు. అయితే, ఆయుధాలు అప్పగించి హమాస్ లొంగిపోవాలని, పాలస్తీనాను వీడి వెళ్లిపోవటానికి అంగీకరిస్తేనే 60 రోజుల కాల్పుల విరమణకు అంగీకరిస్తామని ఇజ్రాయెల్ తెలిపింది. యుద్ధానంతరం గాజాలో హమాస్ కనిపించడానికి వీల్లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టంచేశారు.

## అందుకే ట్రంప్ నన్ను టార్గెట్ చేశారు

డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఆయన ఈ వ్యాఖ్యలు అమెరికాలో వర్గ విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నమేనని అన్నారాయన. 33 ఏళ్ల ఈ డెమొక్రటిక్ సోషలిస్ట్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలే గుప్పించారు. వర్కింగ్ క్లాస్ పీపుల్‌ను ట్రంప్ మోసం చేశారు. ఆ విషయం నుంచి అమెరికన్ల దృష్టిని మరల్చేందుకు ఆయన తనను లక్ష్యంగా చేసుకున్నారని మమ్దానీ అన్నారు. "నిన్న ట్రంప్ నన్ను అరెస్ట్ చేయాలని, దేశం నుండి పంపించాలని, పౌరసత్వం తీసేయాలని అన్నారు. నేను ఈ నగరానికి తరాలుగా మొదటి వలసదారుడిగా, మొదటి ముస్లిం, దక్షిణాసియా మూలాలున్న మేయర్‌గా నిలవబోతున్నాను. ఇది నేను ఎవరో, ఎక్కడి నుంచి వచ్చానో అనే దానికంటే, నేను ఏం కోసం పోరాడుతున్నానో దాన్ని దృష్టి మళ్లించేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నమే అని మమ్దానీ అన్నారు. రిపబ్లికన్లపై తన పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారాయన. న్యూయార్క్ నగర మేయర్ పదవీ రేసులో.. డెమొక్రటిక్ ప్రైమరీలో మాజీ గవర్నర్ ఆండ్రూ కువోమోపై జోహ్రాన్ మమ్దానీ సంచలన విజయం సాధించారు. ఆపై ట్రంప్ సహా రిపబ్లికన్లు మమ్దానీని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. మమ్దానీ పెద్ద కమ్యూనిస్టు పిచ్చోడని.. న్యూయార్క్‌ను నాశనం చేయకుండా తానే కాపాడతానని ట్రంప్ ప్రకటించుకున్నారు. ఈలోపు.. ట్రంప్ ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్‌పై మమ్దానీ తీవ్రంగా విమర్శించారు. ఈ బిల్లు అమెరికన్ల ఆరోగ్యాన్ని హరించివేస్తుందని, ఆకలితో ఉన్నవారి నుంచి ఆహారాన్ని లాక్కుంటుందని, ధనవంతులకే మళ్లీ లాభాలు చేకూర్చే విధంగా ఉంది అని మమ్దానీ విమర్శించారు.

## నన్ను డమ్మీ అన్నవాళ్లకు డాడీ అవుతా'

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.ఆయన ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో మాట్లాడారు.రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది కిరీటం కాదని.. బాధ్యత అని అన్నారు. బీఆర్ఎస్ ట్విట్టర్ పార్టీ దానితో ఎవరికీ ఉపయోగం లేదని.. మా పోటీ ఎప్పుడూ కాంగ్రెస్‌తోనే అని అన్నారు.ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల మీద ఫోకస్ పెట్టాం.. వీలైనన్నీ ఎక్కువ సీట్లు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాజాసింగ్ అంశం జాతీయ నాయకత్వం చూసుకుంటుందని చెప్పారు. తాను డమ్మీ లీడర్‌నా..కాదా..? అనేది త్వరలో చూపిస్తా అని స్ట్రాంగ్ కామెంట్స్ చేశారు. నన్ను డమ్మీ అన్నవాళ్లకు డాడీ అవుతా అని అన్నారు. మొత్తం తెలంగాణలో నా కంటే ఫైర్ బ్రాండ్ ఎవరూ లేరని కీలక వ్యాఖ్యలు చేశారు.తన రాజకీయ జీవితంలో ఇప్పటివరకు 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చాను.. లాఠీ దెబ్బలు తిన్నాను, మావోయిస్టులతో పోరాటం చేశానని గుర్తుచేశారు. అందరినీ కలుపుకుపోవాలి అని ఉద్దేశంతోనే కూల్‌గా ఉంటున్నాను.. నా ఉగ్రరూపం చూస్తే తట్టుకోలేరు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.చొక్కా గుండీలు విప్పి బూతులు మాట్లాడితేనే అగ్రెసివ్ లీడర్ కాదు.. సిద్ధాంతాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లగలిగిన వాడే అసలైన లీడర్ అని అన్నారు. ఆ నమ్మకం, సంకల్పం నాకుంది అని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం మా పార్టీలో ఎలాంటి విభేదాలు లేవు.. అందరం కలిసిగట్టుగానే పనిచేస్తాం అని ప్రకటించారు.

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అవకాశం ఎక్కడుంది?

హరీశ్ రావు కాదా అని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.బనకచర్లపై సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ కు హరీశ్ రావు సిద్ధం కావాలని అన్నారు. ఆధారాలతో సహా అన్ని లెక్కలను సభలోనే బయటపెడతారన్నారు. ఇవాళ గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. గతంలో తెలంగాణ సీఎంగా ఉంటూ చంద్రబాబు, జగన్ తో చెట్టాపట్టాలేసుకుని ఆంధ్రప్రదేశ్ ను సస్యశ్యామలం చేస్తామని కేసీఆర్ చెప్పలేదా అని ప్రశ్నించారు. పక్కరాష్ట్రాలు బాగుపడితే మంచిదే కానీ మన రాష్ట్ర వాటా విషయంలో రాజీపడి ఇప్పుడు మాట్లాడుతారా అని మండిపడ్డారు. కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒత్తిడి తెస్తేనే బనకచర్ల ఆగిందన్న విషయం హరీశ్ రావు గుర్తుంచుకోవాలన్నారు. మా ప్రభుత్వ ప్రయత్న తెలిసి కూడా అబద్ధాలతో ప్రజలను మాయ చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారుబీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి మరేపార్టీకి లేదన్నారు. 56 శాతం బీసీలు ఉన్నారని నిరూపితమైన రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా బీసీని నియమించుకోలేని బీజేపీ పార్టీ మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు.

## "నేను తప్పు చేయలేదు"

లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మూడో రోజు విచారణ నిమిత్తం సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. అయితే, జైలు నుంచి ఆయన్ను విచారణకు తరలిస్తున్న సమయంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. "నేను ఏ తప్పు చేయలేదు, నాపై తప్పుడు కేసులు పెట్టారు" అంటూ చెవిరెడ్డి గట్టిగా కేకలు వేయడం అక్కడ కలకలం సృష్టించింది.వివరాల్లోకి వెళితే, లిక్కర్ కేసుకు సంబంధించి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు వెంకటేష్ నాయుడిని కూడా సిట్ అధికారులు గురువారం కస్టడీకి తీసుకుని ప్రశ్నించనున్నారు.

## ఇండోసోల్ కోసం ఊరినే ఖాళీ చేయిస్తారా..

'ఇండోసోల్ కోసం ఊరినే ఖాళీ చేయిస్తారా..! ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ఊరిని చంపి పరిశ్రమను పెడతామంటే చూస్తూ ఊరుకునేది లేదు' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హెచ్చరించారు. ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. 'గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే... ఇప్పుడు కూటమి ప్రభుత్వం గ్రామ సభలు జరపకుండానే భూములు కేటాయిస్తోంది. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమలు వద్దంటున్న రైతుల గోడును కూటమి ప్రభుత్వం వినడం లేదు.

## ఎట్టి పరిస్థితుల్లో వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దు

జోగులాంబ గద్వాల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, వనపర్తి జిల్లాల కలెక్టర్లతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పథకాలను సమర్థవంతంగా అమలు చేసి వాటి ఫలితాలు పేదలకు అందేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడితే భూ సమస్యలకు విముక్తి లభిస్తుందని, సొంతింటి కల నెరవేరుతుందని ప్రజానీకం అత్యంత నమ్మకంతో తమకు అధికారం అప్పగించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు భూ భారతి, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. చట్టాన్ని రూపొందించడం ఒక ఎత్తైతే.. దాన్ని అమలు చేయడం మరో ఎత్తని.. ఈ చట్టం ఫలితాలు ప్రతి పేదవానికి అందినప్పుడే సార్ధకత నెరవేరుతుందన్నారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆ ప్రభావం ఇందిరమ్మ ఇండ్లపై పడకుండా ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక, ఇండ్ల మంజూరు, నిర్మాణ పనుల పర్యవేక్షణను పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించాలని సూచించారు.

## తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

తమిళనాడు రాజకీయాల్లో ప్రముఖ సినీ నటుడు దళపతి విజయ్ తన తన జోరు పెంచారు. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆయన స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ కీలక ప్రకటన చేసింది. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన విజయ్‌ను ఎన్నుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు పార్టీ కార్యనిర్వాహక మండలి సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వెల్లడించింది.ఇటీవలే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్, టీవీకే పార్టీని స్థాపించి తొలి మహానాడు ద్వారా తన సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### హిమాచల్‌లో జల ప్రళయం.. 37 మంది బలి, రూ.400 కోట్ల ఆస్తి నష్టం!

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు హిమాచల్ ప్రదేశ్‌ను ముంచెత్తుతున్నాయి. ఈ ప్రకృతి బీభత్సంలో ఇప్పటివరకు 37 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రాథమికంగా అంచనా వేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విపత్తులో మండి జిల్లా అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది. ముఖ్యంగా తునాగ్ సబ్-డివిజన్‌లో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. విద్యుత్, తాగునీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఒక్క మండి జిల్లాలోనే సుమారు 40 మంది గల్లంతైనట్లు సమాచారం. అక్కడి ఒక గ్రామం పూర్తిగా నాశనమైందని అధికారులు తెలిపారు. బాధితుల కోసం సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, భారత వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా ఆహార ప్యాకెట్లను జారవిడుస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 250కి పైగా రోడ్లు మూసుకుపోగా, 500కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సుమారు 700 తాగునీటి పథకాలు దెబ్బతిన్నాయి.

# పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్రం ముందుంది

పోటీ లేదని ప్రపంచ నగరాలతోనే మా పోటీ అన్నారు.ప్రపంచంతో పోటీపడే నైపుణ్యత మన యువతలో ఉందని నేను నా సహచర మంత్రులు భావిస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఇండస్ట్రియల్ పార్క్ లో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్ ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కులీ కుతుబ్ షాయిలు హైదరాబాద్ నగరాన్ని నిర్మిస్తే నిజాం నవాబులు హైదరాబాద్- సికింద్రబాద్ జంట నగరాలను నిర్మించారు. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి కలిసి సైబరాబాద్ అనే మూడో నగరాన్ని నిర్మించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని ప్రపంచానికి అందించబోతోందన్నారు. రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెట్ ను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.మహేశ్వరం నియోర్గం పరిధిలో గొప్ప నగరాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం సింగపూర్ తో పాటు ఇతర దేశాల కన్సల్టెన్సీ సంస్థలు నిరంతరం పనిచేస్తున్నాయని సీఎం చెప్పారు. మన దేశంలోనే ఐటీ, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ లెజెండ్ గా ఉంది. ఇప్పుడు గోల్ట్ లో కూడా హైదరాబాద్ లెజెండ్ గా అవతరించబోతున్నదన్నారు. ఒక్కోరంగంలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడంలో మా ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని.. రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా పెట్టుబడుల విషయాల్లో ప్రభుత్వ పాలసీలు మాత్రం మారలేదని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభదాయకంగా జరిగేలా రాయితీలతో పాటు సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారుప్రముఖ ఆభరణాల తయారీ సంస్థ మలబార్ జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ సంస్థ మహేశ్వరంలో నిర్మించిన మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.3.7 ఎకరాల్లో రూ.750 కోట్ల పెట్టుబడితో ఈ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఐపీ జనరల్ పార్కులో మలబార్ సంస్థ ఏర్పాటు చేసింది. కాగ్ ఏడాదికి 10 టన్నుల బంగారు ఆభరణాలు, 1.5 లక్షల క్యారెట్ల వజ్రాల ఆభరణాలను ఉత్పత్తి, వార్షికంగా 180 టన్నుల బంగారు శుద్ధి సామర్థ్యాన్ని కలిగి ఉన్న ఈ యూనిట్ ద్వారా 2000 మంది తెలంగాణలోని స్వర్ణకారులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఫ్యూచర్ సిటీని అందిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు."పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాం"అని సీఎం తెలిపారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారన్నారు.రోశయ్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని తమ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. మా ప్రభుత్వం అరుదైన గౌరవం ఆయనకు కల్పించిందని పేర్కొన్నారు.

# అనర్హులకు పెన్షన్ తీసేస్తే రాజకీయం చేస్తున్నారు'

వ్యవహరిస్తుంది. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్న తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. ఈ క్రమంలో మామిడి రైతుల కష్టాల పై సీఎం చంద్రబాబు సమీక్షించారు. దిగుబడి పెరిగింది, డిమాండ్ తగ్గిపోయింది. అందుకే రేటు కూడా తగ్గింది. రైతులకు ఏం చేయాలో చేస్తాం, కేంద్ర సాయం కూడా తీసుకుంటామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఈ క్రమంలో గత వైసీపీ ప్రభుత్వం పై సీఎం చంద్రబాబు విమర్శలు గుప్పించారు. అనర్హులకు పెన్షన్ తీసేస్తే.. దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారు. నీతిమాలిన వాళ్ళు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారు. కారు కింద కార్యకర్త పడ్డ మానవత్వం చూపించలేదు. కుక్క పిల్ల మాదిరిగా సింగయ్యను పక్కన పడేశారు. సింగయ్య కుటుంబసభ్యులను బెదిరించారని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. రైతులకు వాళ్లు ఏమైనా చేశారా? అని ప్రశ్నించారు. కనీసం డ్రిప్ సామాగ్రి అయినా ఇచ్చారా? అని సీఎం చంద్రబాబు నిలదీశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో కనీసం మాట్లాడే పరిస్థితి కూడా లేదు. వాటాలు వసూలు చేసిన వాళ్లు రైతుల గురించి మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు.తప్పుడు ప్రచారాలు తాత్కాలికమేనని, ప్రజలను ఎక్కువ కాలం మభ్య పెట్టలేరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మనం చేసిన పనులే శాశ్వతంగా ఉంటాయని చెప్పారు. ఈ మేరకు కుప్పంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగయ్య మరణంపై మాజీ ముఖ్యమంత్రి తీరును తీవ్రంగా తప్పుబట్టారు. తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదని ఆయన అన్నారు. సింగయ్య మరణంపై అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కారు కింద పడిన వ్యక్తిని ఎవరైనా వెంటనే ఆసుపత్రికి తరలిస్తారని, వైసీపీ నేతలకు ఈ కనీస స్పృహ కూడా లేదని ఆయన మండిపడ్డారు. మానవత్వం లేకుండా బాధితుడిని కంప చెట్లలో పడేసి వెళ్లారని విమర్శించారు. ఈ ఘటనపై రాజకీయం చేయాలని చూస్తున్నారని, బాధితుడు సింగయ్య భార్యను బెదిరించారని చంద్రబాబు ఆరోపించారు.ఏపీలో ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను ప్రారంభించారు. ప్రముఖ సంస్థ టాటా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచి, వైద్య సేవలను మరింత సులభతరం చేయనుంది.ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించారు. దీనివల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్‌మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది.అలాగే అవసరమైన సందర్భాల్లో రోగులకు వర్చువల్ విధానంలోనే వైద్య నిపుణులతో మాట్లాడించి చికిత్స అందించే సౌకర్యం కూడా ఉంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలను, ప్రైవేటు ఆస్పత్రులను కూడా ఈ నెర్వ్ సెంటర్ ద్వారా అనుసంధానించుకునే అవకాశం కల్పించారు. స్క్రీనింగ్ టెస్టుల నుంచి చికిత్స అనంతర ఫాలో-అప్‌ల వరకు అన్ని సేవలు ఒకేచోట లభిస్తాయి.ప్రస్తుతం మొదటి దశలో కుప్పంలో ప్రారంభమైన ఈ సేవలను, రెండో దశలో చిత్తూరు జిల్లా అంతటికీ, మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంతో ప్రజారోగ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.పనులు చేయడం ఎంత ముఖ్యమో చేసిన పనులను చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కుప్పంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.అభివృద్ధికి టీడీపీ బ్రాండ్ అయితే..పార్టీకి కార్యకర్తలే బ్రాండ్ అని వ్యాఖ్యానించారు. నేతలు అటూ ఇటూ మారతారని కానీ కార్యకర్తలే శాశ్వతం అని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం అంతా కర్యకర్త ద్వారానే జరగాలని అన్నారు. ఇదిలా ఉంటే చంద్రబాబు రెండు రోజుల కుప్పం పర్యటనలో అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

# తెలంగాణకు ఎప్పటికీ కాళేశ్వరమే లైఫ్ లైన్

ఈ ప్రాజెక్టుపై కొందరు పనికట్టుకొని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. పొరుగు రాష్ట్రం జలదోపిడీకి పాల్పడుతుంటే మనోళ్లు మన ప్రాజెక్టునే తప్పు బడుతున్నారు.. గోదావరి నది నుంచి ఎక్కువ నీటిని వినియోగించుకునే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలి.. తెలంగాణకు ఎప్పటికీ కాళేశ్వరమే లైఫ్ లైన్.. కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న అసత్య ప్రచారానికి ఇదే నా సమాధానం' అంటూ ఓ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎమ్మెల్సీ కవిత పోస్టు చేశారు.'తెలంగాణకు కాళేశ్వరమే శ్రీరామరక్ష. ఈ ప్రాజెక్టుపై జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అక్కసు వెళ్లగక్కారు. 'ఏ కోణం లోనూ కాళేశ్వరాన్ని సమర్థించలేం' పేరుతో జూలై 2న ఓ దినపత్రికలో ప్రచురితమైన వ్యాసంలో ప్రాజెక్టు గురించి ఆయన అనేక అసత్యాలు రాశారు. జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఓ రాజకీయ పునరావాస కేంద్రంగా మారడం.. దృష్టకరం' అని %మీజ% కవిత అసహనం వ్యక్తం చేశారు.రాజకీయాల్లో ఎమ్మెల్సీ కవిత దూకుడు పెంచారు. జాగృతి బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించారు. జాగృతి సంస్థ ఉద్యమం నుంచే ఉండగా..ఉద్యమంలో సాంస్కృతిక అంశాలపై పోరాడింది. మరోసారి దీనిని బలోపేతం చేయడానికి కవిత కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం వేగం పెంచారు. ఇదిలా ఉంటే..తాజాగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చాలా ఓపెన్‌గా మాట్లాడారు. మీరు సీఎం అవుతారా అన్న ప్రశ్నకు ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'ఇంకో పదేళ్లకో, పదిహేనేళ్లకో, ఎప్పటికైనా తప్పకుండా ముఖ్యమంత్రి అవుతా.ఎవరైనా రాజకీయాల్లో వ్యక్తిగతంగా ఎదగాలనే కోరుకుంటారు' అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. నిజామాబాద్‌పై దృష్టి సారిస్తా.. ఊహించని రీతిలో అభివృద్ధికి ప్రయత్నిస్తా అని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికలను 40 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే నిర్వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు ఖమ్మంలో ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల హామీని నెరవేర్చకుండా ఎన్నికలకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు జులై 17న రాష్ట్రవ్యాప్త 'రైల్ రోకో'కు పిలుపునిచ్చినట్లు ఆమె వెల్లడించారు.ఉద్యమాలకు ఖిల్లా ఖమ్మం జిల్లా ప్రజలు, బీసీ సోదరులు ఈ రైల్ రోకోలో పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కవిత కోరారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావుపై ఉందని ఆమె అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అనేక సభలలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారని ఆమె గుర్తుచేశారు.కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా విమర్శలు గుప్పించారు. వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని, బీఆర్ఎస్ నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు. అలాగే, పోలవరం-బనకచర్ల నీటి సమస్యపై ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు నోరు మెదపాలని ఆమె డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తెలంగాణ పర్యటనలకు వస్తోన్న వేళ ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు చట్టబద్ధత కల్పించడానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని లేఖలో పేర్కొన్నారు.'దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన బలహీనవర్గాలకు అనాదిగా విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో సరైన ప్రాధాన్యత దక్కడం లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీసీ సమాజం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమిస్తున్నాయి. ఈ ఉద్యమాలకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి అసెంబ్లీ, కౌన్సిల్‌లలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపింది.

# పరామర్శల పేరుతో అరాచకం సృష్టిస్తున్నారు

అరాచకాన్ని, అశాంతిని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారిస్తే, జగన్ మాత్రం అస్థిరతను సృష్టించేందుకు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి పయ్యావుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గత ప్రభుత్వం ఉద్యోగుల నుంచి పాఠశాల పిల్లల భోజనాల వరకు బకాయిలు పెట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసింది. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో ఆ వ్యవస్థను గాడిన పెట్టి, ప్రజలకు ప్రశాంతత, అభివృద్ధి, భరోసా ఇచ్చే పాలన అందిస్తున్నాం" అని తెలిపారు.అయితే, ఈ అభివృద్ధిని అడ్డుకునేలా జగన్ వ్యవహరిస్తున్నారని పయ్యావుల మండిపడ్డారు. "పరామర్శల పేరుతో పర్యటిస్తూ, అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తున్నారు. 'రప్ప రప్ప' నరుకుతామంటే మంచిదేగా అని వారిని వెనకేసుకొస్తున్నారు. ఆయన తీరు సమాజానికి ప్రమాదకరం" అని వ్యాఖ్యానించారు. జగన్ పోకడల పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పయ్యావుల ఇంటింటికీ తిరుగుతూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

సహ ప్రయాణం సాగిస్తున్నదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రధాని తన ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఆ తరువాత ఆయన ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాను ఉద్దేశించి ప్రకటన చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఇరు దేశాలు ద్వైమార్గ వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని, భారత్.. ఘనాకు కేవలం భాగస్వామి మాత్రమే కాదని, ఘనా అభివృద్ధి ప్రయాణంలో సహ ప్రయాణం చేస్తున్నదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయన్నారు. రాబోయే ఐదేళ్లలో పరస్పర వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఫిన్‌టెక్ రంగంలో, భారతదేశం ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని మోదీ పేర్కొన్నారు.

# 'నిజం చెప్పినందుకు లోకేష్ మనుషులు బెదిరిస్తారా?'

కుక్కతో పోల్చడం దారుణమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి శైలజానాథ్ మండిపడ్డారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సింగయ్య మృతిపై అనుమానం ఉందని ఆయన భార్య వెల్లడించడం ద్వారా చంద్రబాబు పన్నిన కుట్రలను బద్దలు చేశారని అన్నారు. నిజం చెప్పినందుకు సింగయ్య భార్యను లోకేష్ మనుషులు బెదిరిస్తారా? ఇంతకన్నా నీచ రాజకీయం ఇంకెక్కైనా ఉంటుందా అని ప్రశ్నించారు. వికృత రాజకీయాలు చేయడం చంద్రబాబు నైజం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా చంద్రబాబు భాషలో మార్పు రావడం లేదు. దళితులు, అణగారిన వర్గాల పట్ల తన అసహనాన్ని ప్రదర్శించకుండా ఉండలేకపోతున్నారు. సత్తెనపల్లి లో జరిగిన సింగయ్య మరణంపై చంద్రబాబు నీచంగా మాట్లాడటం ద్వారా తన నైజాన్ని మరోసారి చాటుకున్నారు. కారు కింద సొంత పార్టీ కార్యకర్త పడితే కుక్క పిల్లలా లాగిపడేశారని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. చనిపోయిన వ్యక్తిని కుక్కతో పోల్చడం వెనుక దళితులపై చంద్రబాబు తనకు ఉన్న చులకలభావాన్ని చాటుకున్నారు. సింగయ్య మరణాన్ని అడ్డం పెట్టుకుని, వైఎస్ జగన్‌పై పన్నిన కుతంత్రంను సింగయ్య భార్య ధైర్యంగా మాట్లాడి పటాపంచలు చేశారు.సింగయ్య భార్య లూర్దు మేరి వైఎస్ జగన్‌ని కలిశారు. తమ కుటుంబానికి వైఎస్ జగన్ అంటే అభిమానమని, ఆయన్ను చూడటానికి తాను, తన భర్త సింగయ్య బయటకు వచ్చామని చెప్పారు. ప్రమాదం జరిగినప్పుడు తన భర్తే స్వయంగా మా పేర్లు, ఫోన్ నెంబర్లు చెప్పారని, అంబులెన్స్‌లోకి చేరేవరకు బాగానే ఉన్నారని, బాగానే మాట్లాడుతున్నారని, తనకు కొద్దిపాటి దెబ్బలే తగిలాయని చెప్పిన విషయం ఆమె గుర్తు చేశారు. ఆటోలో తీసుకెళ్తామని చెప్పినా వినకుండా అంబులెన్స్‌లో తరలించారు. బాగా మాట్లాడుతున్న వ్యక్తి ఎలా చనిపోయాడని ఆమె అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దానికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఎస్పీ సైతం ప్రమాదం జరిగినప్పుడు ఒకలా, ఆ తర్వాత మరోలా మాట్లాడారు. నారా లోకేష్ 50 మందిని తన ఇంటికి పంపించి బెదరించారని బాధితురాలు మేరీ చెబుతోంది. ఇవన్నీ సింగయ్య మరణంపై పలు అనుమానాలకు తావిస్తున్నాయి. దళితుల పట్ల చంద్రబాబు ఎంత ప్రేమ ఉందనేది మా అందరికీ తెలుసు. మొన్న తెనాలిలో దళిత యువకులను పోలీసులు లాఠీలు విరిగేలా కొడితే వారిపై చర్యలు తీసుకోకుండా గంజాయి బ్యాచ్ అని విషప్రచారం చేశారు. గత చంద్రబాబు పాలనను పక్కన పెడితే, ప్రభుత్వం ఏర్పాటైన ఈ ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది దళితుల మీద దాడులు జరుగుతున్నాయి. నిన్ననే చంద్రగిరిలో దళిత మహిళను బట్టలు చించి కొట్టారు. జేమ్స్ అనే యువకుడితే మూత్రం తాగించారు. దళితుల మీద సాంఘిక బహిష్కరణలు ఎక్కువైపోయాయి. సాక్షాత్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇలాకాలో దళితులను సాంఘిక బహిష్కరణ చేసినా కనీసం దానిపై ఒక్క స్టేట్‌మెంట్ ఇచ్చారా? మంగళగిరి నియోజకవర్గంలో దళితులు నడిచారని రోడ్డు మైలపడిందని పసుపు నీళ్లతో కడిగిన దారుణం ఇప్పటికీ మా కళ్లలో కదులుతూనే ఉంది.

అఖండ భూమి

శనివారం 05-07-2025

# ఘనంగా మండలనేని సుబ్బారావు జన్మదిన వేడుకలు

## వేల జీవితాలకు వెలుగు

**చిలకలూరిపేట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో ప్రముఖ పారిశ్రామికవేత్తగా, నిస్వార్థ సేవకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న మండలనేని సుబ్బారావు పుట్టినరోజు. కేవలం తన ఎదుగుదల కోసమే కాకుండా, వేలాది కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ, ఆపదలో ఉన్నవారికి "నేనున్నాను" అంటూ భరోసా ఇచ్చే ఆయన ప్రస్థానం ఎందరికో ఆదర్శప్రాయం.

**సంకల్పం, శ్రమకు ప్రతీక...**

సుబ్బారావు జీవితం సంకల్పానికి, నిరంతర శ్రమకు నిదర్శనం. స్వయంకృషితో ఎదిగి, తన పారిశ్రామిక సామ్రాజ్యాన్ని విస్తరించడమే కాకుండా, తద్వారా వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను కల్పించారు. ఆయన స్థాపించిన సంస్థలు కేవలం వ్యాపార సంస్థలు మాత్రమే కాకుండా, అనేక కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తున్న జీవన మార్గాలు.

**ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు...**

సుబ్బారావు ని కేవలం ఒక పారిశ్రామికవేత్తగా చూడలేం. ఆయన ఒక సామాజిక సేవకుడు, ఆపద్బాంధవుడు. నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చినా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిసినా, ఆయన వెంటనే స్పందించి సహాయం అందిస్తారు. విద్యార్థుల చదువులకు, నిరుపేదల వైద్యానికి, పెళ్లిళ్లకు, గుడిలకు, మసీదులకు, చర్చిలకు కులాలకు మతాలకు అతీతంగా ఆర్థిక సహాయం అందిస్తూ ఎంతో మంది ఆశీస్సులు అందుకున్నారు. ఆయన సహాయం పొందిన ప్రతి ఒక్కరి ముఖంలో ఆనందం, కృతజ్ఞత కనిపిస్తుంది.

**సమాజ సేవలో ముందున్నారు....**

పారిశ్రామిక రంగంలో విజయం సాధిస్తూనే, సుబ్బారావు గారు సామాజిక బాధ్యతను ఏనాడూ విస్మరించలేదు. తన సంపాదనలో కొంత భాగాన్ని నిరంతరం సేవా కార్యక్రమాలకు వినియోగిస్తూ, సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్నారు. ఇది ఆయన వ్యక్తిత్వానికి, సేవా దృక్పథానికి నిదర్శనం.

**స్ఫూర్తిదాయక వ్యక్తిత్వం..**

మండలనేని సుబ్బారావు జీవితం యువతకు, ముఖ్యంగా పారిశ్రామిక రంగంలోకి అడుగుపెట్టాలనుకునే వారికి ఒక స్ఫూర్తి. కేవలం సంపదను కూడబెట్టడమే కాకుండా, దానిని సమాజానికి ఉపయోగించడంలో ఆయన చూపిన ఔదార్యం ప్రశంసనీయం.



ఆయన పుట్టినరోజు సందర్భంగా, చిలకలూరిపేట ప్రజలు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నారు.

# డాక్టర్ చల్లా ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు







**ఆలమూరు, జూలై 4 (అఖండ భూమి న్యూస్):** స్వర్గీయ వంగవీటి మోహన రంగా 78 వ జయంతి వేడుకలు మండల కేంద్రం ఆలమూరు గ్రామంలో శుక్రవారం ఉదయం ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ముందుగా డాక్టర్ చల్లా స్వగృహం నుండి భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించి,స్వర్గీయ రంగా విగ్రహానికి డాక్టర్ చల్లాతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం భారీ కేక్ ని కట్ చేసి రంగా అభిమానులకు పంచారు.రంగా అమర్ రహే అని పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని,పేదల తరపున ఎన్నో పోరాటాలు చేసి,పేదలకు అండగా నిలిచిన గొప్ప పోరాటయోధుడు వంగవీటి మోహన రంగా అని అన్నారు.తదుపరి ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి రోగులకు పండ్లు,బ్రెడ్స్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు,జాతీయ మానవహక్కుల కౌన్సిల్ వైస్ చైర్మన్ గారపాటి శ్రీనివాసు,రామానుజుల శేషగిరిరావు,చల్లా నానాజీ,చల్లా భూషణం,చల్లా సుధీర్ కుమార్,ఎలుగుబంటి సాయిబాబు,ఎలుగుబంటి బూరయ్య,శ్రీపతి వీర్రాజు,రావూరి శివ,శిరిగినీడి పట్టాభి,చల్లా వెంకటేశ్వర్రావు,సామంతుల నాని,చిన్నం హరిబాబు,సామంతుల తాతరావు,సామంతుల బాబీ,గంధం చంద్రం,రాహుల్,నార్గని సెంథిల్ కుమార్,తోరాటి సతీష్,తోరాటి నాగేశ్వర్రావు,చల్లా సూరిబాబు,గంటా వీర్రాజు,శ్రీపతి శ్రీనివాస్,జి మురళి,వెంపల సత్తిబాబు,తాకాసి సత్తిబాబు,ఆచంట నాగసాయి,పైడికొండల దుర్గప్రసాద్, పైడికొండల వెంకటేష్, కొమ్మిశెట్టి సుధీర్,కొమ్మిశెట్టి పృధ్వీ,బాదంపూడి అంజి,బాదంపూడి గణేష్ ,గోపాలపురపు మణి,పాముల కుమార్ సాయి,పి దుర్గ ప్రసాద్,బి దేవా,సిహెచ్. బన్ని,ఎన్ యశ్వంత్,బన్ని పవనిజం,డాక్టర్ చల్లా ఫాలోవర్స్ పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వం ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామ రక్ష.. ఉన్మాదులకు పెద్ద శిక్ష: ప్రత్తిపాటి

## యడ్లపాడు మండలం కారుచోల, గుత్తావారి పాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం.. చంద్రబాబు సమర్థ నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు శ్రీరామరక్ష అయితే.. వైసీపీకి పెద్ద శిక్ష అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. యడ్లపాడు మండలం కారుచోల, గుత్తావారి పాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. గుత్తావారిపాలెంలో రూ.15లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు.. డ్రైనేజ్ లు, కారుచోలలో రూ.25లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీరోడ్లు.. డ్రైనేజ్ ల నిర్మాణం, గ్రామ సచివాలయం, ఆరోగ్యకేంద్రం మరమ్మతు పనులకు గ్రామస్తులతో కలిసి శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి, అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. గత పాలకుల విధ్వంస, దుర్మార్గపాలన తాలూకా చేదు జ్ఞాపకాల నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందన్న ప్రత్తిపాటి, చంద్రబాబు నాయకత్వం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రజలు ఊహించని మేలు జరుగుతుందన్నారు.

**గత పాలకుల లోపభూయిష్టసర్వే వల్ల భూ సర్వే సమస్యలు...**

సంవత్సరంలో చేసిన మంచిని ప్రజలు గ్రహించాలని, జరగబోయే మంచిని స్వాగతించాలని ప్రత్తిపాటి సూచించారు. వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయకుంటే ప్రజలు ఆస్తులు.. భూములు కోల్పోయి రోడ్డునపడేవారని ప్రత్తిపాటి చెప్పారు. భూముల సర్వే గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్న ప్రత్తిపాటి.. గత పాలకులు చేసిన లోపభూయిష్ట సర్వేవల్లే సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు.

**ముక్కూ..ముఖం తెలియనివారికి ఓట్లేసి నష్టపోయారు..**

గుత్తావారిపాలెంలో ఒక్కపని చేయకపోయినా.. గ్రామస్తుల ముక్కూ..ముఖం తెలియనివారికి గతంలో ఓట్లు వేసి తప్పుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. ఎక్కడినుంచో వచ్చిన వారికి ఓట్లు వేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. ఏనాడూ గ్రామాల గురించి పట్టించుకోని వారు.. పల్లెల కోసం పైసా ఖర్చుపెట్టనివారిని దగ్గరకు రానిస్తే, ఎంత నష్టపోయారో గత ఐదేళ్లలో అందరూ అనుభవించారని, మరలా అలాంటి తప్పులు చేయకుండా ప్రజలు జాగ్రత్త పడాలని ప్రత్తిపాటి హితవుపలికారు.

**చంద్రబాబును వద్దనుకున్నందుకు చివరకు ఆస్తులు కోల్పోయారు..**

చంద్రబాబును వద్దనుకున్నందుకు రాష్ట్రం, ప్రజలు ఐదేళ్లు దారుణమైన దుస్థితి అనుభవించారని, అధికారంతో ప్రజల... ప్రభుత్వ ఆస్తులు కాజేయడం తప్ప గత పాలకులు చేసిందేమీ లేదన్నారు. తమకు గిట్టనివారి భూముల్ని కావాలనే నిషేధిత భూముల జాబితాలో చేర్చి ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలు.. కష్టాల నుంచి ప్రజలు ఏడాదిలో ఊపిరిపీల్చుకొని, ప్రశాంతంగా జీవిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజవకర్గంలోని పొగాకు నిల్వలన్నీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించే బాధ్యత తనదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి.. తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్లు వేయిస్తామని స్పష్టంచేశారు. మీరు కోరినవేకాకుండా.. కోరనవి కూడా చేస్తామని, ఎవరు మీకోసం పనిచేస్తున్నారో ఆలోచించాలని ప్రత్తిపాటి ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, ముద్దన నాగేశ్వరరావు, కందిమల్ల రఘురామారావు, కోటయ్య, షేక్ గోడే, సాంబశివరావు, గుత్తా వెంకటేశ్వర్లు, పోపూరి వెంకయ్య, శివరామకృష్ణ, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించిన తాసిల్దార్ ఏ వేణుగోపాల్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించిన తాసిల్దార్ ఏ వేణుగోపాల్ ఆయన ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశం కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేసి మన దేశానికి స్వతంత్రం వచ్చే దిశగా పోరాడిన పోరాడి యోధుడికి ఇవే ఘన నివాళులు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం విఆర్ఓ బాబు డిప్యూటీ తాసిల్దార్ వాసు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ విఆర్వోలు , వీఆర్ఏలు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికి టిడిపి



**అల్లవరం మండలం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** గుండెపూడి,పోతులవారిపేట గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మునుముందు చేయబోయే సంక్షేమాని, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు..ఇంటింటికి తెలుగుదేశం%ఔ%. డోర్ టూ డోర్ క్యాంపైనింగ్ లో భాగంగా వృద్ధులకు పెన్షన్ , తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సరఫరా చేసిన కూటమి ప్రభుత్వం , మిగిలిన సంక్షేమ పథకాలు ఈ ఏడాది కాలంలోనే అందుతాయని కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీ వేగిరాజు వెంకటరాజు, పోతుల అప్పారావు, మద్ద సత్యనారాయణ , కందికట్ల సత్యవతి ,పోతుల మురళి, పోతుల సీతారాం, పోతుల మమత, పోతుల విశాలాక్షి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు కి ఘనంగా జయంతి వేడుకలు



**అల్లవరం మండలం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** కోడూరుపాడు లో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఈ కార్యక్రమం లో టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమ్ముడ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చేట్టి చంద్ర మౌళి, బొర్రా చిట్టిబాబు, బొర్రా ఈశ్వర రావు, వేగిరాజు వెంకటరాజు , దున్నాల దుర్గ , ఎస్సీ సెల్ నాయకులు పచ్చిమాల ఏడుకొండలు తదితరులు... పాల్గొన్నారు

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల అన్న ప్రసాద వితరణకు విరాళం

**శ్రీశైలం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,11,000/-లను శ్రీ సీమ మనీష్ నువాల్, నాగపూర్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.




# ఘనంగా జగ్గంపేటలో మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య జయంతి వేడుకలు

## రాజకీయ శిఖరం రోశయ్య.... కొత్త వెంకటేశ్వరరావు




**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** రాజకీయ నాయకుడికిగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, అన్ని వర్గాల నాయకులకు ఆదరాభిమానాలు చూరగొన్న గొప్ప నేత కొణిజేటి రోశయ్య అని జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొనిజేటి రోశయ్య జయంతి వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ శ్రమపడే తత్వం, ఆర్థిక క్రమశిక్షణ, పట్టుదలతో పని చేయటం రోశయ్య వ్యక్తిత్వమని ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఆర్థిక మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి రోశయ్య అని ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మ ఇండస్ట్రీస్ అధినేత కంచర్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, వి నాగసత్య, కంచర్ల బాబు, నమశ్శివాయ, వీర్రాజు గుప్తా, పొట్టి రాజేష్, రామానుజ, తాతబాబు, సాయిబాబు, బోండా నూకబాబు, ఆర్యవైశ్య ప్రముఖుల అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లూరి చరిత్ర యువతకు స్ఫూర్తిదాయకం

## అల్లూరి 128వ జయంతి వేడుకల్లో జనసేన నాయకులు



**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా జూలై 4 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి చరిత్ర నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వంగవీటి మోహనరంగా జయంతిలు సందర్భంగా నర్సీపట్నంలో వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పన్న దొరబాబు మాట్లాడుతూ బ్రిటిష్ వారి గుండెల్లో ఫిరంగుల దింపి గడగడలాడించిన మహోన్నతమైన వ్యక్తి అల్లూరి సీతారామరాజుని కొనియాడారు. గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటపంద అవలంబించిన మహోజ్వల వ్యక్తి అని అన్నారు. నేటి సమాజం వారి స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలని కోరారు. అతి చిన్న వయసులోనే దేశ పోరాటంలో అసువులు బాసిన పోరాట వీరుడు అల్లూరి అని అన్నారు అల్లూరి జయంతి వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకోవడమే కాకుండా అనునిత్యం అల్లూరిని స్మరించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మారిశెట్టి రాజా బైన మురళి చుక్కల నాని త్రినాథ్ కిట్టు తదితరులు పాల్గొన్నారు

# ధర్మసాగరంలో కాలనీకి అల్లూరి పేరు నామకరణం

## జనసేన నాయకులు అప్పన దొరబాబు అద్దేపల్లి గణేష్



**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా జూలై 4 (అఖండ భూమి న్యూస్):** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి రోజున ధర్మసాగరంలో నూతన కాలనీకి అల్లూరి సీతారామరాజు కాలనీగా నామకరణ చేయడం ఎంతో గొప్ప విశేషమని జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న దొరబాబు నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దె పల్లి గణేష్ పేర్కొన్నారు. దీంతో నూతన కాలనీకి అల్లూరి పేరు నామకరణ చేయడం తో ఆ ప్రాంత ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. అంతరం అప్పన్న దొరబాబు అద్దెపల్లి గణేష్ చేతుల మీదుగా పంచాయతీ కార్యాలయంలోనూ కాలనీలో వివిధ రకాల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మీసాల సత్యనారాయణ మారిశెట్టి రాజా సామి రెడ్డి కిరణ్ శుక్ల నాని నిద్దర కిరణ్ సకల అప్పలరాజు గోవిందరావు శుకల లక్ష్మణరావు కళ్ళెంపూడి శివ సింగంపల్లి మహేష్ శుకల మహేష్ శెట్టి అప్పలనాయుడు నిద్ర లక్ష్మణ్ బైన మురళి చల్ల చంటిబాబు పూడి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు

# మహనీయుడు మన్యం వీరుడు అల్లూరి

## మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు

## ఘనంగా మున్సిపల్ కార్యాలయంలో

## అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం...



**చిలకలూరిపేట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా మున్సిపల్ అధికారులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం జయంతిని పురస్కరించుకొని కమిషనర్ పీ. శ్రీ హరిబాబు మాట్లాడుతూ మన్యం వీరుడుగా భావి భారత పౌరులకు స్వేచ్ఛ స్వాతంత్రలు అందించాలన్న గొప్ప ఆశయంతో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎదురుగా రంపా తిరుగుబాటుకు నేతత్వం వహించిన మహా యోధుడు, మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మకంతో, దాని కోసం బ్రిటిష్ పాలకులను ఎదురొడ్డి పోరాడిన విప్లవ యోధుడునీ.ఆ పోరాటంలో ప్రాణాలను సైతం దేశం కోసం.మాతృభూమి కోసం అర్పించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.అటువంటి మహనీయల త్యాగపలలే నేటి మన స్వాతంత్రం, అటువంటి మహనీయలస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని మహనీయుల ఆదర్శలను పాటించాలని భావితరాలకు మహనీయుల చరిత్ర మార్గదర్శకంగా నిలిచే విధంగా దేశ ప్రతిష్ట ఇనుమడింప చేసే విధంగా. భావి భారత పౌరులు నిలుస్తారని ఆశిస్తూ అల్లూరి సీతారామరాజు ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ. అబ్దుల్ రహీం. రెవెన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ గిరిబాబు. మేనేజర్. మొహిద్దిన్. సానిటరీ ఇన్స్పెక్టర్ చేరెడ్డి రమణారావు. టౌన్ ప్లానింగ్, మెప్మా, ఇంజనీరింగ్ . తదితర మున్సిపల్ అధికారులు పాల్గొని అల్లూరి సీతారామరాజు జయంతి నీ పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించారు

# బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి

## కలెక్టర్ కు అభినందనలు







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 4 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా కలెక్టర్ గా జె. వెంకట మురళి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కు బాపట్ల మండల తాసిల్దార్ షేక్ సలీమా ఆర్డీవో గ్లోరియా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# జన విజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా మహాసభలను విజయవంతం చేయండి




**నెల్లూరు. జూలై 4 (అఖండ భూమి న్యూస్):** దినపత్రిక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 35 సంవత్సరాల ముందుగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి డాక్టర్లు ఉపాధ్యాయులు లాయర్లు అనేకమంది మేధావులు ఏర్పాటు చేసినటువంటి సంస్థ జనవిజ్ఞాన వేదిక అని ఈ జన విజ్ఞాన వేదిక శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించడం కోసం సమాజంలో ఉన్నటువంటి మూఢనమ్మకాలను పోగొట్టి సామాన్య ప్రజలను చైతన్యవంతులను చేయడానికి కృషి చేస్తుందని జన విజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్ తెలియజేశారు నెల్లూరు జిల్లాలో గతంలో అక్షరాస్య ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించి ఈ రాష్ట్రంలో సారాయిని లేకుండా చేసిన ఘనత జన విజ్ఞాన వేదిక కు దక్కుతుందని అదేవిధంగా ప్రతి మహిళ రోజుకు ఒక రూపాయిని పొదుపు చేసుకుని వాళ్ళ జీవితాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్లొచ్చని చెప్పి ఆచరణలో చూపిన ఘనత కూడా జన్మవిజ్ఞాన వేదికదనీ పేర్కొన్నారు. పొదుపు లక్ష్మి ఉద్యమానికి రూపకల్పన చేసింది జనవిజ్ఞాన వేదిక అని తెలియజేశారు ఈనెల ఆరవ తేదీన నెల్లూరు రెడ్ క్రాస్ కార్యాలయంలో జరిగే నెల్లూరు జిల్లా జన విజ్ఞాన వేదిక మహాసభలను విజయవంతం చేయాలని మన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నుండి అత్యధికంగా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అదేవిధంగా మన మెట్ట ప్రాంతం అభివృద్ధి కావాలంటే వెలుగొండ ప్రాజెక్టు శరణ్యమని ఈ వెలుగొండ ప్రాజెక్టు కల సహకారం చేసుకోవాలంటే ఏ విధంగా చేయాలో మాసభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు

# భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల గో సంరక్షణ కు విరాళం

**శ్రీశైలం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణకు విరాళం రూ. 1,00,116/-లను ఉప్పలపాటి నందీశ్వర రాయల్ నెల్లూరు వారు అందజేశారు. ఈమొత్తాన్నిపర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు,శేషవస్త్రం అందజేయబడ్డాయి.



# యూనియన్ జిల్లా నేత జయప్రకాష్ ను ఘనంగా సన్మానం చేసిన ఆశాలు



**గద్వాల జూలై 4 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ ఆర్ పి జయప్రకాష్ ను రాజోలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ముందుగా కేక్ ను కట్ చేసి స్వీట్లు, కార పంచి పెట్టారు. తదనంతరం యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ ఆర్ పి జయప్రకాష్ ను శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యక్రమాలను ఉద్దేశించి యూనియన్ నేత జయప్రకాష్ మాట్లాడుతూ చాలి చాలని జీతాలు తీసుకొని ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని ఆయన చెప్పారు. గర్భిణీ స్త్రీలకు, శిశువులకు ప్రతి బుధవారం, శనివారం వ్యాధినిరోధక టీకాలు ఇప్పిస్తున్నారని వారిని కొనియాడారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షయ వ్యాధి రోగులకు, బి పి, షుగర్ రోగులకు మందులు అందిస్తూ వారిని ఆదుకుంటున్నారని ఆయన తెలిపారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ ప్రతి నెల 18000 వేల రూపాయలు ఇవ్వాలని, యూనిఫాం, రిజిస్టర్లు, నోట్ బుక్ లు, పెన్ లు, తదితర అవసరాలు తీర్చి వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సుజాత, అనిత, మంజుల, విజయలక్ష్మి, రామలక్ష్మ, రేణుక, జయంతి, రేణుక తదితరులు పాల్గొన్నారు

# కూటమి పాలనలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కిర్లంపూడి మండలం టిడిపి నేతలు ....



**జూలై 4 (అఖండ భూమి న్యూస్):** కూటమి పాలనలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి వ్యాఖ్యానించారు. శుక్రవారం కిర్లంపూడి మండలం వీరవరం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కిర్లంపూడి మండలం ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జి వీరం రెడ్డి కాశిబాబు పాల్గొన్నారు. వైసిపి హయాంలో పరదాల పాలన నడిచేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన నడుస్తుందని వారు వ్యాఖ్యానించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. నేరుగా ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. . అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఒకటవ తారీఖునే ఠంచనుగా పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, గ్రామాల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇలా అన్ని అంశాల్లో కూటమిపాలన ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించిన విగ్రహ దాత పైల పోతురాజు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని గతంలో ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్ర పామాయిల్ కార్పొరేషన్ డైరెక్టర్ పైల పోతురాజు శుక్రవారం అల్లూరి జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్లూరికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి నడియాడిన ప్రాంతం మనదని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన కొనియాడారు అనంతరం స్వీట్లు పంచారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చిటికెల శ్రీనివాస్ హెచ్ఎం కుంద్రపు సత్యనారాయణ మండల విద్యాశాఖ టు అధికారి కామారెడ్డి వరహాలు బాబు ఎంపీపీ సాగిన లక్ష్మణ్ మూర్తి శెట్టి లక్ష్మణమూర్తి రెడ్డి గంగరాజు తూతికి నాగేశ్వరరావు పెరమళ్ళ శ్రీనివాసరావు జాన శ్రీను చిటికెల స్వామినాయుడు ప్రభుదాస్ మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయకుమార్ రెడ్డి రమణ పోలిరెడ్డి చిన్నరాజు గ్రామ సర్పంచ్ గొలగాన రాణి జడ్పిటిసి కాపారపు అప్పలనర్స విద్యా కమిటీ సభ్యులు పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటి ప్రచారంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి జూలై 4 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి పట్టణంలోని దిలావర్ బాయ్ వీధి నందు గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి సుపరి పాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్ల పంపిణీ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, తదితర పథకాలు అందుతున్నాయని, మహిళలు అపూర్వ స్వాగతం పలికి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతుందని, కూటమి ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేద ప్రజల ఆకలని తీరుస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో అమృత ద్వారా మంచినీటి ప్లాంట్లను అత్యధికంగా ఏర్పాటు చేశానని తెలిపారు. అవసరమైనచోట్ల మరికొన్ని అమృత ధార వాటర్



ప్లాంట్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాసేవకై రాజకీయాలలోకి వచ్చానని ప్రజల ఆకాంక్ష మేరకు నడుచుకుంటానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు కార్య దక్ష, అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను చిత్తశుద్ధితో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాలకు జమ చేసి తల్లుల కళ్ళల్లో ఆనందాన్ని చూసామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆడబిడ్డ నిధి పథకాన్ని కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. పేదల సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే అనేక చోట్ల సిసి రోడ్లు సైడు కాలువలు మౌలిక వసతులు కల్పించామని అవసరమైన చోట్ల మరికొన్ని రోడ్లు వేసేందుకు ప్రణాళికలో సిద్ధం చేశామని తెలిపారు. కనుక కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని, ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకోవాలని తెలిపారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి, ఎల్ సి రమణారెడ్డి, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, మాజీ సర్పంచ్ షేక్ రియాజ్, సీనియర్ నాయకులు బొజ్జ నర్సింహులు, బొజ్జ శ్రీనివాసులు, గణపం సుదర్శన్ రెడ్డి, వెంకటరత్నం, ఉండేలా గురువారెడ్డి, రామలక్ష్మణులు, తదితర నాయకులు, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు, బూతు కన్వీనర్లు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి చేసి ప్రతి కుటుంబానికి సంక్షేమం అందిస్తాం మంత్రి ఎన్ఎండి ఫరూక్



మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి ఆత్మీయ స్వాగతం పలికిన బంజారా కుటుంబ సభ్యులు

**నంద్యాల రూరల్ జూలై 4 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల నియోజక వర్గంలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీలోని అబా%శీ%డం తాండ (సుగాలి మెట్ట) నందు అబా%శీ%డం తాండ టిడిపి అధ్యక్షులు , నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ , టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుమావత్ స్వామి నాయక్ ఏర్పాటుచేసిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తున్న ప్రభుత్వం పట్ల ఆశీర్వాదం ఇవ్వాలంటూ ప్రజలను కోరారు. బంజారా ఆడబిడ్డలు సోదరులు చూపుతున్న అభిమానం, లబ్ధిదారుల ఆనందాన్ని చూసి మంత్రి ఫరూక్ సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మానిఫెస్టో హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనుల కోసం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించింది అన్నారు .. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యాన్ని గురైన గ్రామాలను తమ ప్రభుత్వం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రైతుల వద్దనుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో సొమ్ము చెల్లించి రైతుల అవసరాలను తీర్చినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన ధాన్యం సొమ్ము రూ.1674 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించినట్లు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర ప్రజలందరూ ఆయనకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు , కొట్టాల శివ నాగిరెడ్డి , నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాజ్ , ప్రేమ్ నాథ్ రెడ్డి , సర్పంచ్ నారాయణ , రాజేష్ , గోవింద నాయుడు , మండ్ల గుర్రప్ప , కట్టెల డిపో గఫార్ , రమేష్ నాయక్ , విజయ్ నాయక్ , కార్తీక్ నాయక్ , గ్రామ పెద్దలు , మహిళలు , సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణను పరిశీలించిన : మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు

**చిలకలూరిపేట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు శుక్రవారం నాడు పారిశుద్ధ పనుల నిర్వహణపై ఆకస్మిక తనకికు వెళ్ళారు. తనిఖీలలో భాగంగా పురుషోత్తపట్నం,అడ్డరోడ్డు సెంటర్ . సుభాని నగర్, రాగన్నపాలెం.గుండయ్య తోట,గడియార స్తంభం సెంటర్, మార్కెట్ ప్రాంతం వెంగళరెడ్డి నగర్, చీరాల రోడ్డు, మద్దినగర్, డంపింగ్ యార్డ్. మానుకొండ వారిపాలెం.కాలనీ. సి ఆర్ కాలనీ. పెదనందిపాడు రోడ్డు. శారద హైస్కూల్ రోడ్డు, చౌత్ర సెంటర్,బస్ స్టాండ్,బహిరంగ ప్రదేశాలు, రోడ్ల శుభ్రత.మురికి కాలువలు, చెత్త సేకరణ వంటి పారిశుధ్య పనులను పరిశీలించారు. తనిఖీలు చేపట్టిన ప్రాంతాల్లోనీ ప్రజలతో మాట్లాడిన కమిషనర్ పారిశుద్ధ పనుల నిర్వహణ ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు, నివాసాల ముందు ఉన్న మంచినీటి గాబులు వల్ల



నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతాయని.పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను, పరిశుభ్రంగా ఉండవలసిన అవసరాన్ని ప్రజలకు వివరించడం జరిగింది,అనంతరం మునిసిపల్ కమిషనర్ పీ.శ్రీ హరిబాబు శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య పనులు ప్రణాళిక బద్ధంగా చేపట్టి, దోమలను నివారించేందుకు చర్యలతో పాటుగా వర్షపు నీరుతో రోడ్లను ముంచెత్తకుండా మురుగు కాల్వల పారుదల సక్రమంగా జరిగేటట్టు చూసుకోవాలని శానిటేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ పీ.శ్రీహరిబాబు తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ ఖాళీ స్థలాలలో చెత్త కుప్పలు లేకుండా చూసుకోవాలని. గార్బేజి పాయింటల వద్ద చెత్త కుప్పలు ఉన్నాయి అని ఫిర్యాదులు వచ్చిన, విధులలో ఫిర్యాదు లు వచ్చిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, ఈ పరిశీలనలో శానిటరీ ఇనస్పెక్టర్ సునీత, సచివాలయ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రులు తదితరులు ఉన్నారు

# చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కి అరుదైన గౌరవం



**చిలకలూరిపేట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** హర్యానాలోని, గురుగ్రామ్ లో భారత పార్లమెంటు హర్యానా ప్రభుత్వ సహకారంతో దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పట్టణ స్థానిక సంస్థల చైర్మన్ లతో"రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" అంశంపై అవగాహన కల్పించడం కోసం జరుగుతున్న రెండు రోజుల జాతీయ స్థాయి సమావేశాలలో మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఆ సమావేశాలలో పాల్గొన్న చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కి అరుదైన గౌరవం



దక్కింది ఈ సమావేశాలలో స్థానిక సంస్థల బలోపేతం అంశం పై ఆయనకు మాట్లాడేందుకు హర్యానా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వేదిక అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా చైర్మన్ రఫాని మాట్లాడుతూ పట్టణ గ్రామ పంచాయతీలు మౌలిక వసతులు సదుపాయాల కల్పనలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు చేసిన తీర్మానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి త్వరితగతిన పరిష్కార మార్గాలు చూపేందుకు చొరవ చూపాలని..ముఖ్యంగా ప్రజా ప్రయోజనార్ధం చేసే తీర్మానాలను 2,3,సంవత్సరాలు కాలయాపన కాకుండా ప్రతి ఏటా పెట్టే వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టే నాటికి నిర్ణయాలు ఆయా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్నట్లయితే స్థానిక సంస్థల బలోపేతం మార్గం సుగమం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.అంతే కాకుండా పట్టణాలు,మేజర్ పంచాయతీలు, వేగంగా అభివృధి చెందాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా.ఉపాధి పారిశ్రామికరుణ కల్పనకు ఆయా మున్సిపాలిటీల మీద ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని సభ దృష్టికి తెచ్చారు.అదే విధముగా గ్రామపంచాయతీలు, కావచ్చు,మేజర్ పంచాయతీలు కావచ్చు,పట్టణాలుగ అభివృద్ధి పరిచే విధానంలో ప్రజారోగ్యం, ప్రణాళిక విభాగానిధి ముఖ్యమైన పాత్ర పోషించవలసివుంది.అందులో పట్టణ ప్రణాళిక విభాగాలు , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు తగినట్లుగా పని తీరు లేదని ,స్థానిక సంస్థల ప్రతీ నిధుల సూచికలను ఏ మాత్రం పాటించని విధముగా పట్టణ ప్రణాళిక విభాగాలు ఉంటున్నాయని. పట్టణ ప్రణాళిక విభాగాలు విధులు నిర్వహణ విధానాలను పున సమీక్ష చేయాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం చిలకలూరిపేట మున్సిపాలిటీ సంబంధించిన పలు అంశాలను. ఫైల్ రూపంలో కేంద్ర మంత్రులకు అందజేసినట్లు తెలిపారు

# జూలై 5వ తేదీన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న మెగా జాబ్ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి... టిడిపి నేత దాసరి సీతారామకృష్ణ



**తూర్పుగోదావరి జిల్లా గోకవరం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలో జులై 5 శనివారం జ్యోతుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా నిరుద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి సీతారామకృష్ణ అన్నారు. మెగా జాబ్ మేళా ప్రచార రథం గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చేరుకోవడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ జాబ్ మేళాను నిరుద్యోగులు అందరూ వినియోగించుకోవాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి సీతారామకృష్ణ మాట్లాడుతూ జులై ఐదో తేదీ శనివారం జగ్గంపేట గోకవరం రోడ్డు లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, కాకినాడ వికాసా సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కు జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాల్లో నిరుద్యోగులు అందరూ ఈ జాబ్ మేళాకు వచ్చి ఉద్యోగాలు సాధించాలని ఈ జాబ్ మేళాలో సాఫ్ట్ వేర్, ఫార్మా, బ్యాంకింగ్, బిపిఓ, టెక్నికల్ రంగాలకు చెందిన సుమారు 33 కంపెనీలలో 1350 మందికి ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని అని అన్నారు. పదో తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న 40 సంవత్సరాలు లోపు వారందరూ అర్హులు అన్నారు. 13000 నుండి 45 వేల వరకు జీతం లభిస్తుందని ఉద్యోగాన్ని పెట్టి భోజనం వసతి వంటి సౌకర్యాలు కూడా లభిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి బాబి, నాగం వెంకటపతి, బదిరెడ్డి రవి, చింతల నాగేశ్వరరావు, గుండెపూడి శ్రీధర్, జుట్ట వీరయ్య దొర నిరుద్యోగులు పాల్గొన్నారు.

# ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ సమన్వయ సమావేశం

హాజరైన ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు



**కాకినాడ జిల్లా పెద్దాపురం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** పెద్దాపురం డివిజన్ ఆఫీసులో ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వైస్ చైర్మన్ ఆది విష్ణు ముఖ్య అతిథులుగా హాజరై పలు తీర్మానాలను ఆమోదించారు. ఖరీఫ్ పంటకు జులై ఐదో తేదీన ఏలేరు నుండి నీటిని విడుదల చేయుట, గత సంవత్సరం ఏలేరు వరదల కారణంగా పరివాహ ప్రాంతంలో గండ్లు పడడంతో వాటిని అత్యవసరంగా పూడుచుటకు అనుమతులు ప్రభుత్వం నుండి కోరుతూ ఖరీఫ్ పంటకు ఎటువంటి ఆటంకము లేకుండా నీటిని సరఫరా చేయవలెను అనడం జరిగింది. నీటి తీరువ వసూళ్లను గత ఐదు సంవత్సరాలుగా ఆయకట్టు రైతుల నుండి చెల్లించుటకు తగు చర్యలు కొరకు జిల్లా కలెక్టర్ వారిని సంప్రదించడం జరిగిందని, ఏలేరురైతులకు ఖరీఫ్ నీళ్ల ఆయకట్టు చివరి వరకు అందే విధంగా చూడాలని డిపార్ట్మెంట్ వారిని కోరడం జరిగింది. ఈ తీర్మాన లను ఆమోదించుకున్నామని ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బస్వా వీరబాబు అన్నారు. డిసీలు రాజశేఖర్, సోము సత్యనారాయణ, నీలం శ్రీను, రాజు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 05-07-2025

# పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ

వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా ఘన నివాళులు



**చిలకలూరిపేట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగ అని జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ అన్నారు. వంగవీటి మోహనరంగ జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కేబీ రోడ్డులోని వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చరణ్‌తేజ మాట్లాడుతూ తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన మహానాయకుడు వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. వంగవీటి మోహన రంగ ఒక కులానికి చెందినవారు కాదని, అందరివారని ఆయన్ను స్మరించుకోవడం అందరి కర్తవ్యమన్నారు. రంగా పేద బడుగు బలహీన నాయకులని, పేదల పట్ల సహృదయ భావంతో ఉంటూ.. ఎప్పుడు వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యం ఇచ్చేవారని గుర్తు చేశారు. పేదల పెన్నిధిగా వంగవీటి రంగా అందరి వాడని, ఒక ప్రాంతానికో చెందిన వ్యక్తిగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అందరి అభిమానం పొందిన నేతగా వంగవీటి రంగా గుర్తింపు పొందారన్నారు. రంగా ఒక వ్యక్తి కాదు అని, శక్తి. పేర్కొన్నారు. ఆయనకు అధికారం పట్ల ఆసక్తి లేదని, ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పమే ఆయన్ని రాజకీయాల్లోకి నడిపించిందన్నారు. . పేదల కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం ఆయన నూరేళ్ల జీవితాన్ని అంకితం చేశారని వెల్లడించారు. ఆయన రాజకీయాల్లో ఉన్నా, ప్రజల మధ్య ఉన్నా %-% ఆయన మాట నిస్సహాయులకు ధైర్యం ఇచ్చిందని, వంగవీటి జీవితపు చివరి అంకం వరకు పేదల కోసం పరితపించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సైతం వంగవీటి మోహనరంగ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని,చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా,నాదెండ్ల మండలం ఉపాధ్యక్షులు దరదాసుల శరత్, యడ్లపాడు మండల అధ్యక్షులు మేకల రామారావు, నాయకులు ఆముదాల.లీలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించండి : ప్రత్తిపాటి

ప్లాట్ల కేటాయింపులో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని అధికారుల్ని ఆదేశించిన ప్రత్తిపాటి

ఆటోనగర్ సమస్యలపై వెంటనే ఏపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్, ఇతర అధికారుల్ని ఫోన్లో సంప్రదించిన ప్రత్తిపాటి.

ప్రత్తిపాటి స్పందనపై సంతోషం వ్యక్తం చేసిన మోటార్ వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ నాయకులు, కార్మికులు.

స్థానిక క్యాంప్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** ఆటోనగర్ లో గతంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్లాట్లు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని, రోడ్లమరమ్మతులు చేపట్టి.. పిచ్చిచెట్లను తొలగించి.. విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలని, అదనంగా 3.50 ఎకరాలు కేటాయించాలని, ఎస్సీ ఎస్టీల ప్లాట్లు వారే వినియోగించుకునేలా చూడాలని పట్టణపరిధిలోని ఆటోనగర్ కార్మికులు, మోటార్ వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ సభ్యులు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిని కోరారు. అలానే చిలకలూరిపేట ఆటోనగర్లో 318 ప్లాట్లకు డీడీలు కట్టిన స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, స్థానికేతరులకు ఇవ్వడంవల్ల సమస్యలు ఏర్పడతాయని కార్మికులు ప్రత్తిపాటికి తెలిపారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి గ్రీవెన్స్ నిర్వహించారు. ఆ సమయంలో స్థానికులతో పాటు, ఆటోనగర్ వర్కర్స్ ఆయనకు తమ సమస్యలు తెలియచేస్తూ వినతిపత్రం అందించారు. కార్మికులు చెప్పింది శ్రద్ధగా విన్న ప్రత్తిపాటి.. సమస్యల పరిష్కారం దిశగా వెంటనే స్పందించారు. అప్పటికప్పుడే ఏపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్ అభిషేక్ చక్రవర్తికి ఫోన్ చేసి మాట్లాడారు. కార్మికుల తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు తమకు పంపిస్తానని, వెంటనే తమరు వాటిపై దృష్టిపెట్టాలని ప్రత్తిపాటి డైరెక్టర్ని కోరారు. ముఖ్యంగా స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, ఇతర ప్రాంతాలవారిని ఆటోనగర్ లోకి అనుమతించవద్దని, ఇప్పటికే ఎవరికైనా ప్లాట్లు కేటాయిస్తే వాటిని రద్దుచేయాలని ప్రత్తిపాటి అభిషేక్ చక్రవర్తికి సూచించారు. ఎమ్మెల్యే సూచనలపై స్పందించిన డైరెక్టర్... వీలైనంత త్వరగా సమస్యల్ని పరిష్కరించి కార్మికులకు న్యాయం చేస్తానన్నారు. ఆటోనగర్ విస్తరణ కోసం అవసరమైతే అదనంగా భూమి సేకరించాలని ప్రత్తిపాటి స్థానిక ఎమ్మార్వోకు సూచించారు. ఆటోనగర్ సమస్యలపై ప్రత్తిపాటిని కలిసిన వారిలో సాంబశివరావు (బుజ్జి మేస్త్రీ), కొండలు, నబీఖాన్. టింకర్ బాబు, ఏపీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ నరసింహారావు ఉన్నారు.

### ఆటోనగర్ ఏర్పాటుచేసిందే టీడీపీ ప్రభుత్వం..

చిలకలూరిపేట కార్మికుల కోసం టీడీపీ ప్రభుత్వంలోనే ఆటోనగర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 2014-19 మధ్యనే అర్హులైన కార్మికులకు ప్లాట్లు కేటాయించి, అన్నిసౌకర్యాలు కల్పించి పనులు చేసుకునేలా చేయడం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆటోనగర్ ను పూర్తిగా నిర్లక్ష్యంచేసి, కనీస వసతులు కూడా లేకుండా చేసి, కార్మికుల్ని కష్టాలపాలు చేసిందని ప్రత్తిపాటి చెప్పారు.



**ఆటోనగర్ వర్కర్స్ సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతాను..**

త్వరలోనే ఆటోనగర్ కు వచ్చి పరిశీలించి, అక్కడి సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి అయినా ఆటో వర్కర్స్ కు న్యాయం చేస్తానని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ప్రత్తిపాటి స్పందనపై సంతోషం వ్యక్తంచేసిన మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు.. కార్మికులు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు. గ్రీవెన్స్ లో భాగంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై సంబంధిత శాఖల యంత్రాంగం దృష్టిపెట్టాలని, ముఖ్యంగా తల్లికి వందన లబ్ధి పొందడంలో మహిళలకు ఎదురయ్యే ఇబ్బందుల్ని త్వరితగతిన పరిష్కరించాలని ప్రత్తిపాటి ఆదేశించారు.

# శ్రీశైలం దేవస్థానం,ఆన్లైన్ ద్వారా ఉచిత స్పర్శదర్శనం టికెట్లు



సామాన్య భక్తుల సౌకర్యార్థం జూలై తిరిగి ప్రారంభమైన ఉచిత స్పర్శదర్శనం

ఉచిత స్పర్శదర్శనానికి భక్తుల నుంచి అనూహ్య ప్పందన

ఉచిత స్పర్శదర్శనం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు

ఉచిత స్పర్శదర్శనాలలో భక్తులు అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు ఆన్లైన్లో టోకెన్ల జారీ

**శ్రీశైలం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** జూలై 1వ తేదీ నుంచి ప్రారంభించబడిన శ్రీస్వామివార్ల ఉచిత స్పర్శదర్శనానికి భక్తులనుంచి. అనూహ్య స్పందన లభించిదని కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉచిత స్పర్శదర్శనం పున: ప్రారంభించిన రోజున పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి. వారి అభిప్రాయాలను అడగడం జరిగిందన్నారు. భక్తులందరు కూడా ఉచిత స్పర్శదర్శనం ప్రారంభం పట్ల ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. గతంల, వచ్చేవారంలో వాలుగురోజులపాటు అనగా మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఉచిత స్పర్శదర్శన సదుపాయ ఏర్పాట్లకు సంబంధించికార్యనిర్వహణాధికారివారు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అన్ని విభాగాల యూనిట్ అధికారులు మరియు పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ సామాన్య భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచడంలో భాగంగానే ఈ ఉచిత సర్వదర్శనం పునః ప్రారంభించడం జరిగిందన్నారు. శ్రీమల్లికార్జునస్వామివారిని భక్తులు స్వయంగా స్పర్శించడం వలన ఎంతో ఆధ్యాత్మిఅ నుభూతిని పొందుతాడన్నారు. అందుకే ఈ ఉచిత స్పర్శదర్శన నిర్వహణ ప ద్ధందీగా ఉండాలన్నారు. ఏ ఒక్క భక్తుడు కూడా. ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండాలన్నారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసిన బాధ్యత దేవస్థానంపై ఉందన్నారు. ఈ కారణంగా ఈ ఉచిత స్పర్శదర్శన విధివిధానాల గురించి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.ఉచిత స్పర్శదర్శనం పొందగోరే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు. ఉచిత స్పర్శదర్శన టోకెన్లను ఆన్లైన్లో అందుబాటులో ఉంచాలని నిర్ణయించడం జరిగింది. ప్రస్తుతం స్పర్శదర్శనం టికెట్లు మరియు ఆయా ఆర్జితసేవాటికెట్లను పొందినట్లుగా భక్తులు ఉచిత స్పర్శదర్శనం కాగా ఉచిత స్పర్శదర్శనానికి సంబంధించి రోజుకు 1000,టోకన్లు మాత్రమే అందుబాటులో %dotron www.srisailadevasthanam.org 6 www. aptemples.ap.gov.in yo% ఈ ఉచిత టోకన్లు పొందవచ్చు. ప్రస్తుతం పరోక్ష సేవ విధానానికి అమలులోఉన్నట్లుగానే ఈ ఉచితటోకన్లు కూడా భక్తులు ఒక్కరోజు ముందుగా ఆన్లైన్ ద్వారా పొందవలసివుంటుంది. అనగా మంగళవారం మధ్యాహ్నం స్పర్శదర్శనం చేసుకోవలసిన భక్తులు సోమవారం నాడే నిర్దిష్ట సమయంలోగా ఈ టోకన్లు ఆన్లైన్ నందు పొందవలసివుంటుంది. ఆన్లైన్ లో టోకన్లు పొందే సమయంలో భక్తుల పేరు, చిరునామా, ఆధారు మరియు ఫోను నెంబర్లను విధిగా నమోదు చేయవలసి వుంటుంది. భక్తులు ఆన్లైన్ ద్వారా పొందిన టికెట్లను స్కానింగ్ చేయడం ద్వారా మరియు ఆధార్ 'గుర్తింపుతో పోల్చిన తదుపరి భక్తులను దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. ఉచిత స్వర్శదర్శనం విధానంలో పారదర్శకత మరియు జవాబుదారీతనం కోసం ఈ ఆన్లైన్ టోకెన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతోంది. కాగా మధ్యాహ్నవేళల తరువాత ఆలయశుద్ధి, మంగళవాయిద్యాలు, సుసాంధ్యము, ప్రదోషకాల పూజలను నిర్వహించవలసి వున్నం దున మధ్యాహ్నం గం.145,నుంచి ఈ ఉచిత స్పర్శదర్శనం కల్పించబడుతోంది. గా ఎవరైనా ఈ ఉచిత ఆన్లైవ్ టోకన్ విధానాన్ని దుర్వినియోగం చేసినట్లయితే చట్టప్రకారం తగు చర్యలు చేపట్టబడుతాయి. కావున భక్తులందరు కూడా తగువిధంగా ఆన్లైన్ ద్వారా టోకన్లను పొంది, స్వామివారి ఉచిత స్పర్శదర్శనాన్ని పొందవలసినదిగా శ్రీశైల దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసులు కోరారు,,,

# తొలి అడుగు సుపరిపాలన



**జి.మాడుగుల, జూలై 4 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం పూర్తి ఒక ఏడాది పూర్తి చేసుకున్నందున సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇంటి ఇంటికి మీ ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాడేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి శుక్రవారం జి.మాడుగుల మండలంలోని పెద్ద లంక గ్రామంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారికున్నటువంటి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం ద్వారా అందే పథకాలు వివరాలను "మై టిడిపి అప్ "లో పొందుపరిచి అమరావతికి పంపడం జరుగుతుందని ఆమె తెలిపారు. అంతేకాకుండా ప్రతి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు.అలాగే ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు ,పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం ,పాటి భీమ్ బాబు ,సమరెడ్డి నాగబ్బాయి, కొండపల్లి పిన్నయ్య, వంజరి చిరంజీవి నాయుడు ,గబ్బాడి శాంతి కుమారి ,కే. బీం బాబు, కె .శ్రీను ,కూడా వివిఎస్ ప్రసాద్ ,ఎస్. వెంకటరమణ , ఎల్ .సత్యనారాయణ ఆర్. కొండబాబు,వి. రమణమూర్తి ,బూత్ ఇంచార్జీలు ,కేఎస్ఎస్ సభ్యులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల విజేతలకు మంత్రులచే బహుమతులు అందజేత



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 4 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు లో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర మంత్రులు, శాసన సభ స్పీకర్ మరియు ఎం పి లు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేసారు.ఈ మేరకు అల్లూరి జయంతి పురస్కరించుకుని కృష్ణదేవిపేట లో శుక్రవారం నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనితా కొల్లు రవీంద్ర, మంత్రి , కందుల దుర్గేష్ ఎం పి కు సి ఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ విజ్యకృష్ణన్, ఎస్. పి. తూహిన్ సిన్హా మరియు రాష్ట్ర మాజీ జీసిసి ఛైర్మన్ ఎంవివి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రథమ స్థానం విజేతకు 50వేలు ద్వితీయ శ్రేణి విజేత కు 30వేల నగదు బహుమతి గా అందజేశారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ జ్ఞాపకార్థం గా నిర్వహించిన ఈ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో 42 టీములు పాల్గొన్నట్లు అల్లూరి యూత్ క్రికెట్ కొచ్ అంబటి నూకరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సున్నిపెంట డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి



**సున్నిపెంట, జూలై 4 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట,స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి సిన్సిపాల్ డాక్టర్ ఏఎం బుచ్చయ్య ,అధ్యక్షత, వహించారు ప్రిన్సిపాల్, మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ కు చెందినటువంటి గొప్ప నాయకుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు,అల్లూరి సీతారామరాజు గిరిజనులకు చేసినటువంటి సేవలను ఆయన కొనియాడారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన చరిత్ర విభాగం అధ్యాపకుడు బాలు మాట్లాడుతూ "గొప్ప గిరిల్లా పోరాట యోధుడు ఆంగ్లేయుల నుంచి విముక్తి పొందడం కోసము గొరిల్లా పోరాటం మార్గంలో పోరాడిన గొప్ప జాతీయ ఉద్యమ నాయకుడు అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడు డాక్టర్ రాజన్న, రాజనీతి శాస్త్ర జ్ఞాపకాలు ఎస్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎం పద్మ, ఇంది ప్రియదర్శన్, పూర్ణిశ్వర్ రెడ్డి మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# పోలీసులు విస్తృత తనిఖీలు



**జి.మాడుగుల, జూలై 4 (అఖండ భూమి న్యూస్):** మండలంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల రహదారులు పాడై పోయి ఉండే అవకాశం ఉందని, ఈ సమయంలో వాహన దారులు నెమ్మదిగా ప్రయాణించాలని ఎస్సై షణ్ముఖరావు అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇచి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని అన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు.



**ఆలమూరు,జూలై 4(అఖండ భూమి న్యూస్):**కూటమి పాలనలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆలమూరు మండలం చెముడులంకలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసిపి హయాంలో పరదాల పాలన నడిచేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన నడుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి వివరించారు. నేరుగా ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. పొగాకు వ్యాపారులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఒకటవ తారీఖునే ఠంచనుగా పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, గ్రామాల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇలా అన్ని అంశాల్లో కూటమిపాలన ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాలలో సిద్ధంగా ఉన్న గ్రామ సింహాలు

వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి రెండు లక్షల రూపాయల నష్టం



**పుల్లలచెరువు జూలై 4 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలో పిడికిటీ వారిపల్లి గ్రామంలో పెద్దిరాజు అనే వ్యక్తికి చెందిన గొర్రెల మంద పై వీధి సింహాల దాడి చేశాయి.. ఈ దాడుల్లో 15 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి.. మరో 10 గొర్రెలకు తీవ్ర గాయాలు అయ్యాయి.. దేవి సింహాల దాడి వల్ల రెండు లక్షల రూపాయలు నష్టం జరిగిందని బాధితుడు లబోదిబోమంటున్నాడు.. సిద్ధంగా ఉన్న గ్రామ సింహాలు ఆషాడ మాసం ప్రారంభంలో అకాల వర్షాలతో చందర్ ముందరగా ఉన్న తరుణంలో వీధుల్లో దర్శనమిస్తున్న వీధి కుక్కలు దీనితో వీధిలో ఎక్కువ కుక్కలు ఉండటం వల్ల పిల్లలు భయభ్రాంతు గురవుతున్నారు ఎక్కడపడితే అక్కడ కుక్కలు ఇష్టానుసారంగా తిరిగి మలవిసర్జనములు పోయడం వల్ల దుర్వాసన ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు మరిన్ని వీధి కుక్కలు తిరిగి మలవిసర్జన వేయడం వల్ల దురవాసన వాసన లు తోప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

# భక్తిశ్రద్ధలతో వారాహి నవరాత్రులు



**ఆలమూరు, జూలై 4 (అఖండ భూమి న్యూస్):** గుప్త నవరాత్రుల సందర్భంగా దక్షిణ భారతదేశంలోనే ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఆలమూరు శ్రీ భట్టీ విక్రమార్కేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కాళ్లకూరి సూరి పండు ఆధ్వర్యంలో విక్రమార్కేశ్వర స్వామి సన్నిధిలోని అమ్మవారికి వారాహి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం నవమి సందర్భంగా నిన్న రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఆ సమయంలో ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారని ప్రధాన అర్చకులు కాళ్ళకూరి సూరిపండు తెలియజేసారు.

# బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా

ఎమ్మెల్యే బండారు సోదరులు.



**ఆలమూరు, జూలై 4(అఖండ భూమి న్యూస్):** బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల పాలిట పెన్నిధి స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78 వ జయంతి సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం, మడికి గ్రామంలో కొత్తపల్లి దుర్గారావు,కొత్తపల్లి నగేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా నూతన విగ్రహాన్ని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యనందరావు తో కలిసి కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశజ్యోతిగా కేవలం 3సంవత్సరాలు శాసనసభ్యునిగా పనిచేసి పేద ప్రజలకోసం అనేక సేవలు అందించిన ఘనత వంగవీటి మోహన రంగా ది అని ఇప్పుడున్న యువత ఎవ్వరు ఆయనని చూడలేకపోయినా ప్రతీ ఒక్కరు ఆయన ఆశయాలను అనుగుణంగా తీసుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రంగా అభిమానులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# నవధాన్యాలుల్లో పంట కోత ప్రయోగం..



భూమికి అధిక సారవంతంగా నవధాన్యాలు సాగు.

**మాస్టర్ ట్రైనర్ ఈశ్వరరావు. జూలై 4 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కొండ గంగుపూడి గ్రామంలో నవధాన్యాల సాగులో పంట కోత ప్రయోగం చేయడం జరిగిందని మాస్టర్ ట్రైనర్ ఈశ్వరరావు అన్నారు.ప్రకృతి వ్యవసాయంలో భాగంగా నువ్వుల్లో నవధాన్యాలు సాగు చేసి వరి నాట్లు వేసే ముందు నవధాన్యాలు సాగు చేయించడం జరిగిందని. నువ్వుల్లో నవధాన్యాలు వేయడం వలన నువ్వు పంటలు ఆదాయం పొందడంతో పాటు ఇతర పంటలతో కూడా ఆదాయం పొందవచ్చునన్నా రు.అలాగే ఇంటి వినియోగానికి ఆకుకూరలు కాయగూరలు వాడుకొనవచ్చునని.రైతుకి ఆదాయం ఇతర పంటల ద్వారా పొందే అవకాశం ఉందన్నారు.జీవ వైవిధ్య పంటలు వేయడం వలన భూములో సూక్ష్మజీవులు పెరగడంతో పాటు పంటగా అవసరమైన పోషకాలను అందిస్తాయి. ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న సిబ్బంది లీడ్ ఫార్మర్స్ వేయడం జరిగిందన్నారు. 25 నుండి 30రకాల విత్తనాలు 12 కేజీలు చొప్పున ఇతర రైతులతో మండలంలో వేయించడం జరిగిందని.దీని వలన వివిధ రకాల వేరు వ్యవస్థ భూమి లోనికి వెళ్లడం వలన భూముల్లో సూక్ష్మజీవులు, బ్యాక్టీరియా,శిలీంద్రాలు అభివృద్ధి చెంది ప్రధాన పంట వేసినప్పుడు పంటకు అవసరమైన పోషకాలను అందించడం జరుగుతుందన్నారు.దీని వలన ఎరువులు పురుగుమందులు లేకుండా ప్రకృతి వ్యవసాయం చేయడానికి దోహదపడుతుంది.ఈ విత్తనాల్లో పప్పు జాతి, నూనె గింజలు, తీగ జాతి,ఆకులను కాయగూరలు, సుగంధ ద్రవ్యాలను కలపడం జరిగిందన్నారు. ఈ పంట కోత ప్రయోగంలో 5ఐ5 లో 50 కేజీల. ఎకరాకు 8 టన్నుల ఎరువు భూమికి అందుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో సభల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వీరభద్ర స్వామి, పెంటయ్య,మల్లేష్ నాయుడు ఐసీఆర్ పీలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సోంపురం పంచాయతీ కార్యదర్శిగా వి. కృష్ణారావు



**వేపాడ జూలై 4 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సోంపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విశ్వనాథం కృష్ణారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొత్తవలస మండలం దేశపాత్రునిపాలెం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీలలో భాగంగా బదిలీపై సోంపురం వచ్చారు. ఈ మేరకు సోంపురం గ్రామంలో తన విధులను సక్రమంగా నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని ఆయన అన్నారు.

# పినపల్ల గ్రామంలో కోలాహలంగా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం



**ఆలమూరు, జూలై 4 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండల పరిధిలోని పినపళ్ళ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ సంగీత సుభాష్ ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ఇందులో భాగంగా ప్రముఖ ఎన్జీవో మిస్టర్ సూరజ్, అబ్దుల్ కలాం మైనారిటీ ఎడ్యుకేషన్ సొసైటీ, ఓఎన్జీసి సంస్థలు సమకూర్చిన జీవవైవిధ్యానికి ఆలంబనగా నిలిచే మామిడి,నేరేడు,వేప,ఉసిరి, మారేడు,కొబ్బరి వంటి వివిధ రకాలకు చెందిన వంద మొక్కలను నాటారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా 150 లీటర్ల కెపాసిటీ గల 10 పెద్ద సైజ్ డస్ట్ బిన్లను గ్రామంలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుభాష్ మొక్కలు, డస్ట్ బిన్లు సమకూర్చిన అబ్దుల్ కలామ్ సొసైటీ, ఓఎన్జిసి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్థులు ఈ డస్ట్ బిన్లు ఉపయోగించడం ద్వారా గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఓఎన్జిసి అధికారులు కె.శ్రీకృష్ణ,శివ కుమార్,ఎంపీడీవో ఏ రాజు, ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి,ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లచ్చిబాబు, ఉపసర్పంచ్ యనమదల రాణి శ్రీనివాస్, పినపళ్ల జనసేన పార్టీ గ్రామాధ్యక్షులు నామాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ శైలం మండలంలో మొదలుపెట్టిన
## సుపరిపాలనలో తొలి అడుగు



**శ్రీశైలం మండలం సున్నిపెంట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** ,శ్రీశైలం నియోజకవర్గం సున్నిపెంట బండ్ల బజార్ సెంటర్ నుండి, శ్రీశైలనియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రభుత్వ పాలన ద్వారా,పట్ల ప్రజల అభిప్రాయాన్ని,సంక్షేమ పథకాల అమలు మరియు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం యొక్క పని తీరు పట్ల ప్రజాదరణ ను తెలుసు కొనేందుకు శ్రీశైలం నియోజకవర్గం లోని సుండిపెంట, బండ్ల బజార్ వద్ద నుండి మొదలుపెట్టి లింగాలగట్టు గ్రామాల లో ప్రతి ఇంటికీ వద్దకు కూటమి నాయకులు , కార్యకర్తలు,బూత్ కన్వీనర్ లు వారి %ఖూా% సభ్యులతో కలిసితెలుగుదేశం పార్టీ చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో బూత్ కన్వీనర్ లు ప్రజల వద్ద నుంచి సరియైన వివరాలు అడిగి తెలుసుకోవడం జరుగుతోంది అని శ్రీశైలం మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారని మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, తెలిపారు,,,

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**నెల్లూరు ప్రతినిధి జూలై 4 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట ది నెల్లూరు డిస్ట్రిక్ రైస్ క్యాన్వాసింగ్ ఏజెన్సీ అసోసియేషన్ నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు తమిళనాడు రాష్ట్ర గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ తరపున కేక్ కట్ చేసి ఘనంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా సేగు షణ్ముఖరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి కొణిజేటి రోశయ్య వారి యొక్క బడ్జెట్ ని ఆ రోజుల్లో ప్రతిపక్షం కూడా ఏమి అబ్జెక్షన్ చెప్పకుండా తీర్మానం చేయడం జరిగింది అలాంటి వ్యక్తికి మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో గుర్తింపు ఇవ్వాలని అలాగే ఒంగోలు విశాఖపట్నం గుంటూరు జిల్లా వివిధ జిల్లాల్లో మన కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహాన్ని మున్సిపాలిటీలో పర్మిషన్ ఇచ్చి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని పర్మిషన్ ఇప్పించడం జరిగింది నెల్లూరు జిల్లాలో కూడా మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ గారికి అలాగే దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారెడ్డి గారికి మున్సిపల్ కమిషనర్ గారికి వీరికి కూడా మేము విన్నవించుకుంటున్నాము నెల్లూరు పట్టణంలోనే నడిబొడ్డులో మా వైశ్యులు ఎక్కువగా ఉండే ప్రాంతంలో కొణిజేటి రోశయ్య గారి విగ్రహాన్ని ప్రతిష్ట చేసుకునే కొరకు సెంటర్లో ఒక స్థలాన్ని ఇప్పించి వారి యొక్క ఆత్మ శాంతిచ్చేలాగా ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాం రాబోయే రోజుల్లో కూడ ప్రభుత్వం గుర్తించి భారతరత్న అవార్డు ఇవ్వాలని మేము ప్రభుత్వాన్ని విన్నవించుకుంటున్నాం అని తెలిపారు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి శే గు షణ్ముఖరావు. ఏపీ మహాసభ ఆర్గనైజర్ కోట గురుబ్రహ్మం. ఎంపీ ఆంజనేయులు. పవనాసి సురేష్ బాబు. గాదం శెట్టి హేమంత్. దాస లక్ష్మీనారాయణ. జొన్నలగడ్డ మోహన్ రావు. పచ్చిపులుసు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## ఒక్క అడుగు ప్రజల కోసం...

కావలి అభివృద్ధి.. కావ్య బ్రాండ్..



**కావలి జూలై 4 (అఖండ భూమి న్యూస్):** ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సుపరిపాలన తొలిఅడుగు "సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణం 8వ వార్డు చింతంవారి వీధిలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు,దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన వార్డు నాయకులు,ప్రజలు..స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించి,కరపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే..చింతవారి వీధిలో అధికారులతో కలిసి 22 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..ఆనందం వ్యక్తం చేసిన వార్డు ప్రజలు..

## బీజామృతంతో నారు శుద్ధి చేస్తే తెగుళ్లు నివారించవచ్చు

మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ.



**వేపాడ జూలై 4 (అఖండ భూమి న్యూస్):** వరి నాట్లు వేసే రైతులు బీజామృతంతో వరి నారు శుద్ధి చేసి నాట్లు వేయడం వలన తెగులు నివారించవచ్చని మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని వీలుపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ శానాపతి లీలా అప్పారావుల పొలంలో వరి నాట్లను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా బీజామృతంతో నారు శుద్ధి చేసి చిగుర్లు తుంచి కాలిబాటలు వేసి వరి నాట్లు వేశారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి రైతులందరూ వారి యొక్క పొలంలో వరి నాట్లు వేసేటప్పుడు బీజామృతంతో నారు శుద్ధి చేసి చిగుల్లుతుంచి నాటాలని తెలియజేశారు.ఈ విధంగా నారు శుద్ధి చేయడం వలన భూమి నుండి లేదా విత్తనం నుండి వ్యాపించే వ్యాధులను తగ్గించవచ్చునని. కాండం తొలిచే పురుగు యొక్క గుడ్లు ఆకు చివర భాగంలో ఉంటాయని. కావున చిగుర్లు తుంచుటవలన వాటిని ప్రారంభ దశలోనే తొలగించవచ్చునన్నారు.ఈ విధానం రైతులందరూ పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి గోకేడ వెంకట్రావు,గ్రామ పెద్దలు సేనాపతి అప్పారావు గోకడ రామస్వామి నాయుడు రైతులు మహిళా రైతులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మండలం టిడిపి నేతలు





**( బైర్లూటి ) శ్రీశైలం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూరు, బైర్లూటి గూడెం,కూటమి పాలనలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు ఆత్మకూరు మండలం. బైర్లూటి ,గూడెం లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు,వైసిపి హయాంలో పరదాల పాలన నడిచేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన నడుస్తుందని వారు వ్యాఖ్యానించారు.గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం,అభివృద్ధి ఫలాల,గురించి వివరించారు.నేరుగా ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. . అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తల్లికి వందనం పథకం దేశంలోనే చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు.ఒకటవ తారీఖునే ఠంచనుగా పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, గ్రామాల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇలా అన్ని అంశాల్లో కూటమిపాలన ప్రజల ఆదరాభిమానాలను పొందుతుందన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నా మనీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణ లో రాష్ట్రస్థాయి 32వ న్యూరో కాన్ సదస్సు ప్రారంభం



**నెల్లూరు జూలై 4 (అఖండ భూమి న్యూస్):** అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపీ న్యూరో ఖాన్ సదస్సును ఈరోజు నెల్లూరు న్యూరో క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ నారాయణ హాస్పిటల్ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ జూలై 4 నుంచి 6వ తేదీ వరకు జరిగే ఈ సదస్సులో మొదటిరోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని మందులతో తగ్గని మూర్ఛ వ్యాధికి సర్జరీ విధానాల గురించి వెన్నునొప్పి, స్ట్రోక్ తదితర జబ్బులకు సంబంధించి వైద్య రంగంలో అవలంబిస్తున్న అత్యాధునిక చికిత్స పద్ధతుల గురించి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు అందువలన రోగులకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ రాష్ట్రస్థాయి సదస్సును నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించేందుకు సహకరించిన డాక్టర్ పొంగూరు నారాయణ గారికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆంధ్ర ప్రదేశ్ న్యూరో సైన్సెస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వెంకట రమణమూర్తి గారు మాట్లాడుతూ తల గాయాలు బ్రెయిన్ ట్యూమర్స్ మూర్ఛ, చిన్నపిల్లల్లో వచ్చే న్యూరాలజికల్ సమస్యల గురించి ఈ సెమినార్ లో చర్చించడం జరుగుతుందని ఈ సెమినార్ ను నెల్లూరు న్యూరో క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సంపత్ ప్రెసిడెంట్ డాక్టర్ పి ఎస్ రెడ్డి అలాగే రాష్ట్ర న్యూరో సైన్సెస్ అసోసియేషన్ తరపున నారాయణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ సాయికిరణ్ మేము నలుగురం కలిసి ఈ సదస్సును నిర్వహిస్తున్నామని ఇందుకు సహకరించిన డాక్టర్ పొంగూరు నారాయణ గారికి మరియు వైద్యులకు వైద్య విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం నెల్లూరు న్యూరో క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి ఎస్ రెడ్డి గారు మాట్లాడుతూ గతంలో ఈ రాష్ట్ర స్థాయి సదస్సును 2007 మరియు 2017 లో నిర్వహించామని ఇప్పుడు మూడోసారి నిర్వహిస్తున్నామని ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సు లో దేశ నలుమూలల నుంచి సుమారు 600 మందికి పైగా వైద్యులు 70 మందికి పైగా వక్తలు పాల్గొంటున్నారని తెలిపారు

# బ్యాంకుల ద్వారా అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ వి ప్రసాద్..

**శంఖవరం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సేవలను ప్రతీ ఇంటికీ చేరవేసే దిశగా చేపట్టిన డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (%ణఖీ%) స్యాచురేషన్ క్యాంపులు ప్రజలలో ఆశాజనక స్పందనను పొందుతున్నాయి. మూడు నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమం గ్రామాల్లో ఆర్థిక చైతన్యానికి బీజం వేస్తోందని పలువురు అంటున్నారు. ఈ క్యాంపుల ప్రారంభం కాకినాడ జిల్లా పందూరు గ్రామంలో శుక్రవారం జరిగింది. స్టేట్ లెవెల్ బ్యాంక్ కమిటీ ఆంధ్రప్రదేశ్ ఆదేశాలతో, నాబార్డ్, యూనియన్ బ్యాంక్, రాష్ట్ర ప్రభుత్వం కలిసి దీన్ని సమన్వయపూర్వకంగా అమలు చేస్తున్నారు. బ్యాంకింగ్ సేవలకు ఇప్పటికీ దూరంగా ఉన్న కుటుంబాలకు ఇప్పుడు



తలుపుతట్టే అవకాశమిదని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ వి ప్రసాద్ చెప్పారు.ప్రతి శుక్రవారం గ్రామాల్లో ఈ క్యాంపులు నిర్వహిస్తామని, ప్రజలు బ్యాంకులకు వచ్చేయాల్సిన అవసరం లేకుండా సేవలు తాము వారి దాకా తీసుకెళ్తామన్నారు. ఖాతా లేనివారికి ఖాతాలు ఓపెన్ చేయడం, గతంలో నిష్క్రియంగా మారిన ఖాతాలను తిరిగి యాక్టివ్ చేయడం, పీఎం సురక్షా బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా, అటల్ పెన్షన్ స్కీం లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తగిన నమోదులు కూడా చేస్తున్నామని తెలిపారు.కాకినాడ జిల్లాలోని మొత్తం 385 గ్రామ పంచాయతీల్లో మూడు నెలల పాటు ఈ క్యాంపులు జరుగుతాయి. బ్యాంకింగ్ సేవలపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలంటూ వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డి.డి.ఎం వై సోమనాయుడు, ఎఫ్ఎల్సి మేనేజర్ అప్పారెడ్డి, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దేవ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ శివకుమార్, బి సుమంత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

# సామాజిక సమస్యలపై పోరాటం అల్లూరి స్ఫూర్తితోనే సాధ్యం



సామాజిక కార్యకర్త మేకల కృష్ణ ..

**శంఖవరం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** నేటి సమాజంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై పోరాడేందుకు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు మార్గాన్ని తీసుకోవడమే శిరోధార్యమని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలో అల్లూరి 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ సమీపంలో గల అల్లూరి విగ్రహానికి మేకల కృష్ణ, స్థానికులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట సమయంలో అల్లూరి శంఖవరంలో బస చేయడం శంఖవరం ప్రజల అదృష్టమన్నారు. నాడు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భారతీయులపై బ్రిటీషు పాలకులు ఎన్నో అక్రమ కేసులు పెడుతూ, జైళ్ళో పెడుతూ, ఎంతోమందిని చంపారన్నారు. వీటిని ప్రతిఘటించి అల్లూరి బ్రిటీషు పాలకులపై విరోచిత పోరాటం సాగించారన్నారు. గత వైసిపి పాలనలో గ్రావెల్, లాటరైట్, పెద్ద బండరాళ్ళను గ్రామీణ ప్రాంతాల నుండి తరలించే టిప్పర్లపై గ్రామీణ ప్రాంత ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపితే అక్రమంగా 3 కేసులు పెట్టారన్నారు. కాని ప్రస్తుతం కూడా టిప్పర్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారన్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా, డివిజనల్, మండల అధికారులకు పిర్యాదు చేసామని, కాని నేటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. బ్రిటీషు పాలన పోయినప్పటికీ అధికారుల్లో ప్రజలపై గాని, ప్రజా సమస్యలపై గాని స్పందించే గుణం లేకపోగా, బ్రిటీషు వారి లక్షణాలు పోలేదని దీని ద్వారా నిరూపితమవుతుందన్నారు. అల్లూరి స్ఫూర్తితో త్వరలోనే ప్రజాబలంతో శాంతియుత పోరాటానికి సిద్ధపడుచున్నామన్నారు. కార్యక్రమంలో కొల్లుబోయిన రాజు, బొమ్మిడి సత్తిబాబు, బొర్రా సత్యనారాయణ, కొల్లుబోయిన భగవాన్, సూరకాసుల నాగేశ్వరరావు, మేకల అశోక్, బొర్రా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి
# మహాప్రభో.. మధ్యాహ్నం భోజన కార్మికులు ఆందోళన

**జూలై 4 (అఖండ భూమి న్యూస్):** 18 సంవత్సరాల నుండి మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా ఐ. పోలవరం హైస్కూల్ నందు మహాలక్ష్మి ఏజెన్సీ ద్వార పనిచేస్తున్న ఇళ్ల వెంకటలక్ష్మి, కట్టా లక్ష్మి, కొప్పిశెట్టి అనంతలక్ష్మి, ఇళ్ళ దుర్గ, కార్మికులను ఒక్కసారిగా విధుల నుంచి తీసివేయటంతో ఐ.పోలవరం మండలం ఎంఈఓ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.. మాకు ఎటువంటి సమాచారాన్ని ఇవ్వకుండా అర్థాంతరంగా మా ఉద్యోగాలను తీసేసారని 18 సంవత్సరాల నుండి ఈ ఉద్యోగం మీద మేము బ్రతుకుతూ జీవనయానం కొనసాగిస్తున్నామని, ఉద్యోగం పోవడంతో మా బ్రతుకులు రోడ్డు మీద పడ్డాయని లబోదిబోమన్నారు. ఇళ్ల వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఉద్యోగం పోయిందని విషయం తెలియడంతో నా భర్త తీవ్ర అనారోగ్య పాలైపోయాడని దిక్కుతోచని



పరిస్థితుల్లో కుటుంబాన్ని వెల్లబుచ్చుకుంటున్నానని ఆవేదన వ్యక్తపరిచారు. కేవలం రాజకీయ ఒత్తిడి వల్లే మమ్మల్ని తీసేసారని బాధితులు మీడియా ముందు తెలిపారు. మా మీద దయవుంచి కూటమి నాయకులు మళ్ళీ మాకు ఉద్యోగాలు ఇప్పించాలని మీడియా ముందు కోరారు. వీళ్ళకి సంఘీభావంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దుర్గారావు, ఎండిఎం ప్రధాన కార్యదర్శి కొమ్ము సత్యవేణి పాల్గొని ఎంఈఓ ఆఫీస్ ముందు నినాదాలు చేసి, ఎంఈఓ కొండా రెడ్డి, హైస్కూల్ ఎచ్ఎం వీధి సురేష్ బాబు లకు వినతిపత్రం సమర్పించారు. ఎట్టి పరిస్థితుల్లో వారి ఉద్యోగాలు వారికి ఇప్పించాలని లేకపోతే ఈ ఉద్యమాన్ని జిల్లా స్థాయిలో తీసుకెళ్తామని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విధుల నుంచి తొలగించిన కార్మికులకు సంఘీభావం ప్రకటించారు.

## ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వారి జయంతి వేడుకలు



**కాట్రేనికోన జూలై 4 (అఖండ భూమి న్యూస్):** ముఖ్య అతిధిలు గా ఎస్ ఆర్ కె ప్రతాప్ రాజు కాట్రేనికోన మండలం గెద్దనపల్లి గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షులు మట్ట శివకుమార్ ఆధ్వర్యంలో విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ ప్రతాప్ రాజు పాల్గొని ముందుగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం బిజెపి కోనసీమ జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు మట్ట సూరిబాబు సెక్రటరీ కొత్తలంక సురేష్ గుబ్బల భైరవ మూర్తి కొవ్వూరు సత్యనారాయణ రాజు కొవ్వూరి వెంకట నరసింహారాజు ఇందుకూరు సూర్యనారాయణ రాజు అల్లూరి సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**కాట్రేనికోన జూలై 4 (అఖండ భూమి న్యూస్):** సుపరిపాలనలో తొలి అడుగు - డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమం కాట్రేనికోన మండలంలో పాల్గొన్న ప్రభుత్వవిప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు సుపరిపాలనను తొలి అడుగు -డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమం లో కాట్రేనికోన మండలం కాట్రేనికోన గ్రామంలో ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని పెన్షన్ల పెంపు తల్లికి వందనం గ్యాస్ రాయితీ మత్స్యకారులు సేవ లో వంటి సంక్షేమ కార్యక్రమాలు సీసీ రోడ్ల నిర్మాణం రోడ్ల ఆధునికరణ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ఈ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజలు యొక్క అభిప్రాయాలను వివిధ సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జిలు కోఇంచార్జి లు క్లస్టర్ యూనిట్ ఇంచార్జి కో ఇంచార్జి పాల్గొన్నా.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి

సీఐటీయు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ



**యర్రగొండపాలెం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 9న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ తెలిపారు. శు క్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని ఎస్ఓ హెూంలో సిఐటియు కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 29 కార్మిక చట్టాలను మార్చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి, కార్మికులను యజమానులకు కట్టుబానిసలుగా మారుస్తుందని విమర్శించారు. ఉన్న చట్టాలు సక్రమంగా అమలు కాక కార్మికులు నిరంతరం శ్రమ దోపిడీకి గురవుతున్నారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే మరింత దోపిడీకి గురవుతారని అన్నారు. ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని, వచ్చే కూలి డబ్బులతో కుటుంబాలు గడవడమే కష్టంగా ఉందని అన్నారు. పని గంటల పెంపు ప్రతిపాదన యజమానుల ప్రయోజనాలకే తప్ప కార్మికుల ప్రయోజనాలకు కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టేందుకు ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి టంగుటూరి సత్యనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి మల్లేశ్వని, ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రమణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజల హక్కుల కోసం పోరాడి, మాతృభూమి స్వేచ్ఛకోసం తన ప్రాణాలర్పించిన అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి



**యానం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి సందర్భంగా సీతారామరాజు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన యానం ప్రాంతీయ పరిపాల అధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్,సి.ఐ-అడలర్సన్,ఎస్సై-శేరు నూకరాజు తదితరులు అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధి అఖిల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు జులై 4, 1897 వ సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా పాలకుడు మండలం లోని మొగల్లు అనే గ్రామంలో వెంకటరామ రాజు మరియు సూర్య నారాయణమ్మ అనే దంపతులకు జన్మించారని సీతారామరాజు తల్లి సంప్రదాయాలను ఆచరించే గృహిణి, తండ్రి వృత్తిపరంగా ఒక ఫోటోగ్రాఫర్, 1902 సంవత్సరంలో వృత్తి కారణం తో రాజమండ్రి లో స్థిరపడ్డాని,భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి,దానికొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని,కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు- నిరుపేదలు- అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీకొన్నారని, బుద్ధి అఖిల్ తెలిపారు.

# ఆదర్శవంతంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

యంఇఓ ఆంజనేయులు

**యర్రగొండపాలెం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** మండలం లోని అన్నిపాఠశాలలో నూతనంగా చేరిన ఒకటో తరగతి విద్యార్థులకు పండుగ వాతావరణం లో "సామూహిక అక్షరాభ్యాసం" కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు గ్రామస్తులు సమక్షంలో పండుగ వాతావరణం లో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినట్లు యంఇఓ ఆంజనేయులు తెలిపారు. యం పి పి యస్ గురిజే పల్లి (మెయిన్) పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులు చక్కగా రెడీ చేసి క్రమ శిక్షణతో పాఠశాలకు పంపించటం హర్షణీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలు వనరులు ఉపయోగించుకోవాలనీ, తల్లికి వందనం అందరికీ చక్కగా ఉపయోగ పడుతుందనీ, కేవలం డబ్బులనే కాకుండా విద్యార్థులకు




ప్రభుత్వ - ప్రైవేటు పాఠశాలలలో ఏవి ఉపయుక్తంగా వుంటాయో చూడాలనీ, మేధో సంపత్తికి, మానసిక వికాసానికి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కృషి గమనించాలన్నారు. విద్యార్థులకు చక్కని తర్ఫీదు నిస్తూ విద్యా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లల అభిమానం చూరగొన్న లలితా మేడమ్ ని ప్రత్యేకించి అభినందించారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో ఏర్పడే భావనలే వారి జీవితం పై ప్రభావితం చూపుతాయనీ తల్లి తండ్రులు గమనించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వారి మనోధైర్యాన్ని నింపుతూ, పాఠశాల అంటే భయం, కష్టం తో కాకుండా ఇష్టం గా వచ్చేటట్లు ప్రతీ ఉపాధ్యాయులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పలకలు, బలపాలు, నోట్ పుస్తకాలు పంచి అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యంఇఓ ఆంజనేయులు తో పాటు ప్రధానోపాధ్యాయులు శ్రీ.వెంకట సుబ్బయ్యా, %వీజ% చైర్మన్ మల్లా రెడ్డి ఉపాధ్యాయులు యస్ లలిత, గురవమ్మ, సునీత, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారతీయ హిందూ సన్యాసి తత్వవేత్త స్వామి వివేకానంద 123 వ వర్ధంతి



**యానం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** భారతీయ హిందూ సన్యాసి-తత్వవేత్త స్వామి వివేకానంద 123వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునుస్వామి, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్, సీఐ-అడలర్సన్,ఎస్సై- శేరు నూకరాజు తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధి అఖిల్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఒక హిందూ సన్యాసి తత్వవేత్త,రచయిత, సంగీతకారుడు.. వేదాంత తత్వశాస్త్రం గురువు-హిందూమతం అత్యంత ప్రసిద్ధ- ప్రభావవంతమైన ఆధ్యాత్మిక నాయకులలో ఒకరని, పంతొమ్మిదవ శతాబ్దపు భారతీయ ఆధ్యాత్మిక వేత్త రామకృష్ణ పరమహంస ప్రధాన శిష్యుడు,అతను యునైటెడ్ స్టేట్స్- ఐరోపాలో హిందూ మతంతో పాటు భారతీయ వేదాంత-యోగా తత్వాలను ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి, స్వామి వివేకానంద సర్వమత సామరస్యాన్ని ప్రోత్సహించడంలో 19వ శతాబ్దపు చివరి భాగంలో ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా హిందూమతాన్ని ప్రోత్సహించడంలో ఘనత పొందారని, భారతదేశంలో హిందూ పునరుజ్జీవనానికి సంబంధించిన ప్రముఖ వ్యక్తులలో ఆయన ఒకరని,బ్రిటీష్ ఇండియాలో భారత జాతీయవాద భావనను కూడా ప్రవేశపెట్టారని వివేకానంద రామకృష్ణ మఠం మరియు రామకృష్ణ మిషన్ స్థాపించారని,4 జూలై 1902 లో 39 సంవత్సరాల వయసులో మరణించారని ఈ సందర్భంగాతత్వవేత్త, రచయిత, సంగీతకారుడు వేదాంత తత్వశాస్త్రం గురువు-హిందూమతం అత్యంత ప్రసిద్ధ-ప్రభావవంతమైన ఆధ్యాత్మిక నాయకులలో ఒకరు పంతొమ్మిదవ శతాబ్దపు భారతీయ ఆధ్యాత్మిక వేత్త రామకృష్ణ పరమహంస ప్రధాన శిష్యుడు అతను యునైటెడ్ స్టేట్స్- ఐరోపాలో హిందూ మతంతో పాటు భారతీయ వేదాంత- యోగా తత్వాలను ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి, స్వామి వివేకానంద సర్వమత సామరస్యాన్ని ప్రోత్సహించడంలో 19వ శతాబ్దపు చివరి భాగంలో ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా హిందూమతాన్ని ప్రోత్సహించడంలో ఘనత పొందారని భారతదేశంలో హిందూ పునరుజ్జీవనానికి సంబంధించిన ప్రముఖ వ్యక్తులలో ఆయన ఒకరని బ్రిటీష్ ఇండియాలో భారత జాతీయవాద భావనను కూడా ప్రవేశపెట్టారని వివేకానంద రామకృష్ణ మఠం మరియు రామకృష్ణ మిషన్ స్థాపించారని, 4 జూలై 1902 లో 39 సంవత్సరాల వయసులో మరణించారని ఈ సందర్భంగా బుద్ధి అఖిల్ తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ జెండా రూపకర్త, రచయిత,పింగళి వెంకయ్య 62వ వర్ధంతి

**యానం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 62వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునుస్వామి,మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్,సి.ఐ-అడలర్సన్, ఎస్సై-శేరు నూకరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధి అఖిల్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య స్వాతంత్ర్య సమరయోధుడు భారత జాతీయ త్రివర్ణ పతాక రూపకర్త, స్వేచ్ఛా-స్వతంత్ర భారతదేశ స్ఫూర్తికి పర్యాయపదంగా మారిన మహోన్నత వ్యక్తి ఈరోజు మనం చూస్తున్న జాతీయ జెండా వెంకయ్య రూపకల్పనే,వెంకయ్య ఆఫ్రికాలో జరిగిన ఆంగ్లో బోయర్ యుద్ధంలో దక్షిణాఫ్రికాలో బ్రిటిష్ సైన్యంలో సైనికుడిగా పనిచేశారని,గాంధేయ సిద్ధాంతాలపై దృఢ విశ్వాసం గొప్ప జాతీయవాది అయిన వెంకయ్య యుద్ధ సమయంలో మహాత్ముడిని కలిసి సమావేశం జరిగినప్పుడు వెంకయ్యకు 19 సంవత్సరాలని, విజయవాడలో వెంకయ్య మహాత్ముడిని కలుసుకుని జెండాకు సంబంధించిన వివిధ డిజైన్లతో కూడిన తన ప్రచురణను చూపించిన వెంకయ్య,జాతీయ జెండా ఆవశ్యకతను గుర్తించిన గాంధీ 1921లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తాజాగా దానిని రూపొందించమని వెంకయ్యను కోరారని, మొదట్లో వెంకయ్య కుంకుమ మరియు ఆకుపచ్చ రంగులతో ముందుకు వచ్చారని, తర్వాత మధ్యలో స్పిన్నింగ్ వీల్ మరియు మూడవ రంగు- తెలుపుతో అభివృద్ధి చెందిందని,జెండాను 1931లో భారత జాతీయ కాంగ్రెస్ అధికారికంగా ఆమోదించిందని, పింగళి వెంకయ్య తన జీవితాన్ని మాతృభూమి సేవకే అంకితం చేసిన నిజమైన దేశభక్తుడని భారతదేశానికి జాతీయజెండా ద్వారా దాని గుర్తింపు-గర్వాన్ని



అందించిన మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య అని,వెంకయ్య గాంధీ సిద్ధాంతాల ప్రకారం నిరాడంబరంగా జీవించిన పింగళి వెంకయ్య 4 జూలై 1963లో మరణించారని ఈ సందర్భంగా బుద్ధి అఖిల్ తెలిపారు.

# అత్యంత ఘనంగా అల్లూరి 128వ జయంతి వేడుకలు

## కృష్ణదేవిపేటలో అల్లూరి స్మారక పార్కులో రాష్ట్ర స్థాయిలో నిర్వహణ.

**గొలుగొండ జూలై 4 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్కులో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గారి 128వ జయంతి వేడుకలు రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు,రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, ఎంపీలు సీఎం రమేష్,కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహీన్ సిన్హా తదితర ప్రముఖులు హాజరయ్యారు. అల్లూరి సీతారామరాజు మరియు మల్లుదొర స్మారక సమాధులకు ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం స్పీకర్ అయ్యన్న అధ్యక్షతన జరిగిన సభలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అల్లూరి జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ,గెజిట్ జారీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్కును పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. గతంలో మాజీ ఎంపీ దుంపా మేరీ విజయ్ కుమారి సుమారు 50లక్షలతో ప్రారంభించిన అభివృద్ధి పనులు నిధుల కొరత వల్ల నిలిచిపోయాయని, ప్రస్తుతం దాతల సహకారంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. ఈ దఫా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్కు అభివృద్ధికి రాజ్యసభ సభ్యులు మస్తాన్‌రావు యాదవ్ రూ.10 లక్షలు, లోక్‌సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు



రూ.10 లక్షలు,అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ రూ.30 లక్షలు నిధులుగా ప్రకటించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు వారికి కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ విద్యుత్ సరఫరా,శిథిలమైన ప్రొజెక్టర్ రూమ్ మరమ్మతులు,ప్రహరీ గోడ నిర్మాణం వంటి అభివృద్ధి అంశాలపై సూచనలు చేయడమేకాక,పార్కులో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం తరఫున జీతభత్యాలు అందేలా చూడాలని పర్యాటక శాఖను కోరారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ పార్కు అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ.30 లక్షలు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు సమీకరించి సహాయం చేస్తానన్నారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ అల్లూరి పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శమని,ఇచ్చిన నిధులు బాధ్యతగా వినియోగించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ అల్లూరి బ్రిటీష్ పాలనను ఎదిరించిన మహోన్నత యోధుడని కొనియాడారు. సీఎం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం పేదలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత మాట్లాడుతూ అల్లూరి పోరాట స్ఫూర్తిని యువతకు చేరవేయాల్సిన బాధ్యత మనందరిదని, కేవలం 27సం. ల వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం, గిరిజన ప్రజల కష్టాల కోసం పోరాటం చేసి, ప్రాణాలు త్యాగం చేసిన అల్లూరిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరత ఎంతైనా ఉందని అన్నారు. గంజాయి వినియోగాన్ని ప్రోత్సహించేవారికి పథకాలు నిరాకరించే అంశం పరిశీలనలో ఉందని తెలిపారు. పార్కు అభివృద్ధికి రూ.5 లక్షలు ప్రకటించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అల్లూరి రియల్ హీరోగా యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్పీకర్ నాయకత్వంలో జిల్లా అభివృద్ధి బాటలో నడుస్తుందని చెప్పారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అల్లూరి జీవితం పాలకులకు మార్గదర్శకమని,ఆయన పోరాట ప్రదేశాన్ని స్మారకంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పర్యాటక ప్రదేశాలను కలుపుతూ సర్క్యూట్ రూపంలో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు తాతారావు,జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ రాజన్న సూర్య చంద్ర, టిడిపి మండల అధ్యక్షులు అడిగర్ల నాని బాబు,మాజీ జెడ్పిటిసి వేణు,అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ

## మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 4 (అఖండ భూమి న్యూస్):** బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెంలోని కళ్యాణ మండపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేసి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబాపట్ల జిల్లా కు పురుడు పోసుకున్న అదృష్టం నాకే దక్కిందన్నారుముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలను ప్రకటనలు చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నట్టేట్లో ముంచారని ధ్వజమెత్తారుపించన్లతో ప్రజలను మభ్యపెట్టి ప్రజలను మోసం చేసి ఓట్లతో గెలుపొందారని మండిపడ్డారు ఎక్కువ నష్టం జరిగింది రైతులకి అని కనీసం రైతులు కష్టపడి పండించిన పంటలకు కనీసం గిట్టుబాటు ధరలు కూడా లేకుండా పోయిందని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానాలు హామీలు ఇచ్చారు కానీ ఆ పథకాల్లో కోతలే కోతలు అన్నారు తల్లికి వందనం పథకం క్రింద విద్యార్థుల తల్లులు ఖాతాల్లో 15 వేల రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చే 13 వేల రూపాయలు మాత్రమే జమ చేయడం సిగ్గుచేటు అన్నారు చంద్రబాబు నిరుపేద ప్రజల పక్షాన ఎప్పుడు నిలబడలేదనిఈరోజు మనమందరం ఎందుకు ఓటు వేసేమని బాధపడవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు కోవిడ్ కరోనా సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ప్రాణాలపై దృష్టి పెట్టారని అన్నారు ప్రజలను తిరిగి చైతన్యవంతులను చేసేందుకు మన జగనన్న మండల గ్రామ స్థాయిలో విస్తృత సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగుదేశం ప్రభుత్వ చేస్తున్న మోసపూరిత హామీలను తిప్పికొట్టేలా ప్రతి ఒక్కరు ప్రశ్నించే విధంగా ఉండాలని తెలిపారు పిట్టల వాని పాలెం మండలంలో మండల కమిటీ గ్రామ కమిటీ బూత్ కమిటీలను మీరే ఎన్నుకుని కమిటీలను నియమించాలని తెలిపారు త్వరలో గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దెందుకూరు సీతారామరాజు, వైస్ ఎంపీపీలు దొంతి రెడ్డి సింధు కోటిరెడ్డి, చేబ్రోలు కృపానందం, రాష్ట్ర ఎస్ఎస్ఎల్ నాయకులు మండే విజయ్ కుమార్ బడుగు ప్రకాష్ రాష్ట్ర మైనార్టీ నాయకులు, అహ్మద్ హుస్సేన్, మాజీ ఎంపీపీ షేక్ బాజీ మండల యువజన బాగా అధ్యక్షులు షేక్ మౌలాలి మండల కన్వీనర్ ఉయ్యూరు లీల శ్రీనివాస్ రెడ్డి శ్యామల నాగిరెడ్డి చేబ్రోలు వీరయ్య చల్లపల్లి విజయరాజు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మేడూరిఆంజనేయులు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**చిలకలూరిపేట జూలై 4 (అఖండ భూమి న్యూస్):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పట్టణంలోని ఎన్ ఆర్ టి సెంటర్లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మేడూరి ఆంజనేయులు మిత్ర బృందం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి జేజేలు పలికారు. అనంతరం మేడూరి ఆంజనేయులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అల్లూరి సీతారామరాజు అని అయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని అన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడుఅని అన్నారు. అలాంటి మహనీయుని పుట్టినరోజు నాడే నా మిత్రుడు తరిగొప్పుల యుగంధర్ పుట్టినరోజు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం మేడూరిఆంజనేయులు( ఆర్ కే భవన్) కార్యాలయంలో కేక్ కట్ చేసి తరిగొప్పుల యుగంధర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం జడ్పిటిసి సభ్యులు ఇంటూరి మురళి, సురేష్, సతీష్ మద్దుల ప్రసాదు, కొరిటాల కోటేశ్వరరావు, నాదెండ్ల సుందర బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఎమ్మెల్యే నోటికి ఏది వస్తే అది మాట్లాడడం కరెక్ట్ కాదు

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు మాజీ ఎమ్మెల్యే కోన సవాల్



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 4 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నోటికి ఏది వస్తే అది మాట్లాడడం కరెక్ట్ కాదు అని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి సవాల్ విసిరారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మొన్న 9 వ వార్డులో పర్యటిస్తూన్న సందర్భంలో బోయన శివమ్మ అనే మహిళ పార్టీ మారలేదన్న అక్కసుతో పెన్షన్ తీసి వేసారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన వర్మ మాట్లాడడం జరిగినది కానీ వాస్తవ పరిస్థితి చూస్తే ఆ మహిళకు ఒక కూతురు( బోయిన శిరీష) మరియు ఒక కొడుకు ఉన్నారు. నాడు జగనన్న ప్రభుత్వ హయాంలో ఆమె కూతురుకు టీచర్ ఉద్యోగం వచ్చింది. టీచర్ ఉద్యోగం రావడంతో గవర్నమెంట్ నిబంధనల ప్రకారం పెన్షన్ ఆగిపోయింది,ఇది అసలు వాస్తవ పరిస్థితి. వాస్తవాలు తెలుసుకోకుండా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నోటికి ఏది వస్తే అది మాట్లాడడం కరెక్ట్ కాదు.మరి కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న ఆ మహిళకు వేగేశన నరేంద్ర వర్మ పెన్షన్ ఎందుకు ఇప్పించలేకపోయారో సమాధానం చెప్పగలరా అని మాజీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రశ్నించారు.

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలు



**యర్రగొండపాలెం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతిని పురస్కరించుకొని యర్రగొండపాలెం మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక ఆర్యవైశ్య నాయకులు, యువజన సంఘ సభ్యులు, పెద్దలు, యువత భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తు చేస్తూ సంఘ నేతలు ప్రసంగిస్తూ రోశయ్య ఒక నిరాడంబర నేత. పదవులు, ప్రసిద్ధికి దూరంగా ప్రజాసేవకు జీవితం అంకితం చేసిన మహానుభావులు అని కొనియాడారు. వారి రాజకీయ జీవితం యువతకు ప్రేరణగా నిలుస్తుందని, వారి సూత్రాలను అనుసరిస్తూ సంఘసేవను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నాయకులు సూరె వెంకట రమేష్. రామచంద్రయ్య, యక్కలి భాగ్యరావు, కాకుమాను వెంకట సురేష్, కందూరి కాశి, పబ్బిశెట్టి, శ్రీనివాసరావు, ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, యక్కలి అనంత్, గుర్రం కృష్ణ, సూరె వెంకటస్వామి, యక్కలి ప్రసాద్, పొట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# బీమా పథకమును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఇ.వి రమణ

## మండల వ్యవసాయ అధికారి నీరజ




**యర్రగొండపాలెం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** వాతవరణ ఆధారిత బీమా పథకమును రైతులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం. పొందాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఇ.వి రమణ తెలిపారు. శుక్రవారం బోయలపల్లి గ్రామంలోని సచివాలయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతికూల వాతవరణ పరిస్థితులు, వాటి విపత్తుల నుండి వచ్చే నష్టాలపై ఆర్థిక రక్షణ కల్పిం చడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రత్తి పంటకు ఒక ఎకరాకు రూ.2100 ప్రీమియం రైతులు చెల్లించిన యెడల ఎదైనా ఆకాల విపత్తుల కారణంగా ప్రత్తి పంటకు వ్యవసాయ భీమా కంపెనీ వారు మొత్తంగా రూ.42000 వరకు చెలిస్తారని వివరించారు. మండల వ్యవసాయ అధికారి నీరజ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా, ఐసీఐసీఐ కంపెనీ వారు అందించే పంటల భీమా గురించి వివరించారు. ఈ పథకము గురించి ఎటువంటి సందేహాలు ఉన్నా రైతులు రైతు సేవ కేంద్రాలను గానీ, సీఎస్సీ సెంటర్లను గానీ సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. బీమా చెల్లించేందుకు ఈనెల 15వ తేది వరకు అవకాశం ఉందన్నారు. రైతులు ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బలరామస్వామి. వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు లో ఘనంగా అల్లూరి 128 వ జయంతి వేడుకలు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 4 (అఖండ భూమి న్యూస్):** స్వసంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 228 వ జయంతి వేడుకలు మండలంలో పలు చోట్ల అత్యంత ఘనంగా నిర్వహించారు. కొయ్యూరు లో రాష్ట్ర మాజీ జిసిసి ఛైర్మెన్ ఎంవివి ప్రసాద్, మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజేంద్రపాలెం, మంప ల్లో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కె. సుధా ఆధ్వర్యంలో అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించగా, రామరాజుపాలెం లో టీడీపీ నాయకుల లోతా భీమరాజు విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం అల్లూరి నడయాడిన చారిత్రిక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల పి డి అంబటి నూకరాజు, టీడీపీ నాయకులు మాకడ బాలరాజు, బాచి భూదరాల్ల సర్పంచ్ సాగిన సంజీవ్ డి. సత్యనారాయణ, సీపీఎం నాయకులు సూరిబాబు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రపాలెం, మంప లో అల్లూరికి నివాళులు అర్పించిన ఎంపీడీఓ అల్లూరి 128 వ జయంతి వేడుకలలో భాగంగా స్థానిక రాజేంద్రపాలెం అల్లూరి పార్క్, మంప వద్ద స్మారక మందిరం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి ఎంపీడీవో జివిడి ప్రసాద్, ఇంచార్జ్ ఈఓపిఆర్డిఓ, టీడీపీ నాయకులు శివరామరాజు ల ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. భావితరాలకు గుర్తుగా అల్లూరి చారిత్రిక ప్రాంతాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పందిరి మోహన్ రావు, పలువురు యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి



**శంఖవరం జూలై 4 (అఖండ భూమి న్యూస్):** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన నేత వంగవీటి మోహన రంగా అని శంఖవరం రంగా యూత్ సభ్యులు పేర్కొన్నారు. మండల కేంద్రం శంఖవరంలోని రామజన్మభూమి వీధిలో గల వంగవీటి రంగా విగ్రహానికి రంగా 78వ జన్మదినం పురష్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సంధర్భంగా రంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని వర్గాల ప్రజలు అణగారిన వర్గాలను పట్టి పీడిస్తున్న సమయంలో వారికి అండగా నిలిచి, వారిలో మనోధైర్యాన్ని నింపి భరోసా కల్పించిన మహానేత వంగవీటి మోహన రంగా అన్నారు. రంగా స్ఫూర్తితోనే నేటి యువత ముందడుగు వేసి, పేద ప్రజలకు భరోసాగా నిలవాలన్నారు. కార్యక్రమంలో గవరసాని కొండలరావు, బొర్రా శశి, రంగా యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

